తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
శుక్రవారం
02 మే 2025
పేజీలు : 8
Follow :

# మేడే పోరాట స్ఫూర్తి తో ఉద్యమించాలి

## పల్లా దేవేందర్ రెడ్డి ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి

**కొండమల్లేపల్లి, మే 1 (జనంసాక్షి ):**
మేడే పోరాట స్ఫూర్తితో కార్మికులు హక్కుల కోసం పోరాటాలు తీవ్రతరం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. మే డే సందర్భంగా మండల కేంద్రంలో ఆటో వర్కర్స్ యూనియన్, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నూతనంగా ఏర్పాటు చేసిన జెండాలను పల్లా దేవేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్య అతిథిగా హాజరైన పల్లా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను, కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తుందని అన్నారు. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా వంద సంవత్సరాలలో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను ముందుకు తెచ్చిందని అన్నారు. వీటికి వ్యతిరేకంగా గత కొన్నేళ్లుగా కార్మిక వర్గం చేస్తున్న ఆందోళన, పోరాటాలతో కొంత ఆలస్యమైనప్పటికీ ప్రస్తుతం అమలు చేస్తూ కార్మిక హక్కులను పూర్తిగా హరించే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఉపాధి, నిరుద్యోగం, అధిక ధరలు, ఆకలి, అసమానతలు, ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను




పట్టించుకోకపోగా ఈ సమస్యలు మరింత తీవ్ర రూపం దాల్చే ఆర్థిక విధానాలను విచక్షణారహితంగా అమలు చేస్తుందని అన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టేందుకు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్స్ మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని తెలిపారు. మేడే అమరవీరుల స్ఫూర్తిని కొనసాగిస్తూ మే 20 సార్వత్రిక సమ్మెకు సన్నద్ధం కావాలని దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయిని మాధవ రెడ్డి, మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ ఉప సర్పంచులు మంగ్యా నాయక్, యేకుల సురేష్, ఆటో యూనియన్ అధ్యక్షులు ఆదిరాల శ్రీను, పంగ శ్రీరాములు, సహాయ కార్యదర్శి పెద్దిరాజు, రామయ్య, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఇంద్రయ్య, గౌరవ అధ్యక్షులు దాస్, నాగరాజు, బిక్షం, శ్రీరాములు, ఏఐటీయుసి మండల కార్యదర్శి వెంకటయ్య, శంకర్, తదితరులు పాల్గొన్నారు.



# తుంగతుర్తి జూనియర్ సివిల్ జడ్జిగా మొహమ్మద్ గౌస్ పాషా..

## స్వాగతం పలికిన బార్ అసోసియేషన్..

**తుంగతుర్తి మే 1 (జనంసాక్షి)**
తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్టు జడ్జిగా మహమ్మద్ చాంద్ పాషా బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కం స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ సికింద్రాబాద్లో పనిచేసి బదిలీపై తుంగతుర్తి కి వచ్చారు ఇక్కడ గతంలో పనిచేసిన జడ్జి సూర్యాపేటకు బదిలీపై వెళ్లారు ఈ మేరకు ఆయన మాట్లాడుతూ తన శక్తి మేర కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయడంతో పాటు చట్టబద్ధమైన పాలన చేస్తానని అన్నారు. ఈ మేరకు తుంగతుర్తి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదవీ బాధ్యతలు చేపట్టిన జడ్జి మొహమ్మద్ గౌస్ భాషా కు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో బార అసోసియేషన్ అధ్యక్షులు అన్నపర్తి జ్ఞాన సుందర్ . వైస్ ప్రెసిడెంట్ కా రింగుల వెంకటేశ్వర్లు. ప్రధాన కార్యదర్శి పర్వీన్. జాయింట్ సెక్రెటరీ మల్లపాక రవికుమార్. ట్రెజరర్ సతీష్. ఎగ్జి క్యూటివ్ మెంబర్స్. ప్రతాప్ సీనియర్ న్యాయవాది కుమారస్వామి హరిచరణ్ చంద్రబోలి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు ఆసుపత్రిలో అందుబాటులో ఉండాలి

## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ నారాయణ అమిత్

**మిర్యాలగూడ మే 1 (జనం సాక్షి)**
వైద్యులు రోగులకు మెరుగైన సేవలందించేందుకు వారికి అందుబాటులో ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ అన్నారు.పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని గురువారం ఆకస్మిక తనిఖీ చేసిన చేసిన సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ఆసుపత్రిలోని డాక్టర్ల అటెండెన్స్ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎనిమిది మంది డాక్టర్లు ముందస్తు సమాచారం లేకుండా విధులకు రాకుండా ఆబ్సెంట్ కావడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎటువంటి అనుమతులు లేకుండా విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన డాక్టర్ల పై జిల్లా కలెక్టర్ కు నివేదిక అందజేయనున్నట్లు తెలిపారు. అనంతరం చికిత్స పొందుతున్న రోగుల వద్దకు వెళ్లి వారితో మాట్లాడి వారికి అందుతున్న సేవలు, మౌలిక వసతుల పై ఆరా తీశారు. ఆసుపత్రికి సంబంధించిన పలు అంశాలపై సబ్ కలెక్టర్ చర్చించారు.



# పొంగులేటి సతీమణి.. అమ్మలాంటి గుణం..

**ఖమ్మం, (జనంసాక్షి) :**
వేడి వేడి అన్నంలో కాస్తంత ఆవకాయ పచ్చడి, నెయ్యి వేసుకొని తినడం తెలుగు రాష్ట్రాల ప్రజలకు అలవాటు. అందుకే వేసవి కాలం వచ్చిందంటే చాలు.. చాలామంది తమ అమ్మగారింటి నుంచి వచ్చే ఆవకాయ పచ్చడి కోసం ఎదురు చూస్తుంటారు. ఇదంతా ఎందుకంటారా..? అమ్మగారింటి నుంచి ఆవకాయ పచ్చడి రావడం సహజం, కానీ అదే ఆవకాయ పచ్చడి మంత్రిగారి సతీమణి చేతుల మీదుగా తయారై మనం తినే పల్లెంలోకి వస్తే.. ఆ సంతోషమే వేరు కదా! ఈ విషయంలో తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీసుకు వచ్చే అభిమానులు, ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నాయకులు అదృష్టవంతులనే చెప్పాలి. ఇంతకీ విషయమేమిటంటే..
మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి మాధురికి అమ్మలాంటి మనసు ఉందని ఆయన ఆఫీసుల్లో పనిచేసే సిబ్బంది చెబుతుంటారు. ఏటా వేసవి కాలం వచ్చిందంటే చాలు.. స్వయంగా మాధురి క్వింటాళ్ల కొద్దీ మామిడికాయ పచ్చళ్లు తయారు చేయిస్తారు. ఈ పచ్చళ్ల తయారీలో ఆమె కూడా స్వయంగా పాల్గొంటారు. మామిడి తురుము పచ్చడి, సన్న ముక్కల పచ్చడి, లావు ముక్కల పచ్చడి, అల్లం మామిడి పచ్చడి వంటి రకరకాలుగా మొత్తం పది రకాల మామిడి కాయ పచ్చళ్లు తయారు చేయిస్తుంటారు. ఇలా తయారైన పచ్చళ్లను ఏం చేస్తారో తెలుసా?
మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయానికి వివిధ పనుల కోసం వచ్చే ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు, నాయకులకు మధ్యాహ్న భోజనాలు ఏర్పాటు చేస్తుంటారు. ఆ సందర్భంగా మంత్రి సతీమణి మాధురి చేతుల మీదుగా తయారైన మామిడి కాయ పచ్చడిని కూడా వడ్డిస్తుంటారు. అంతేకాదు పొంగులేటి కుటుంబానికి చెందిన రాఘవ కన్ స్ట్రక్షన్స్, క్యాంపు ఆఫీసు, హైదరాబాద్ లోని తమ ఆఫీసుల సిబ్బందికి జాడీల కొద్దీ పచ్చళ్లు పంపిస్తుంటారు. మరికొన్ని జాడీల పచ్చళ్లను తమ వియ్యంకుల కుటుంబాలకు, సమీప బంధువులకు కూడా పంపిస్తుంటారు. ఇలా ఏటా పచ్చళ్ల తయారీ ప్రక్రియను మంత్రి సతీమణి మాధురి ఎన్నో ఏళ్లుగా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు.









# సాయుధ పోరాట యోధురాలు పశ్య కన్నమ్మకు ఘన నివాళి

✧ దశాబ్దాలుగా పేద వర్గానికి న్యాయం చేసేందుకే కన్నమ్మ కృషి

✧ అంత్యక్రియల్లో పాల్గొన్న జాతీయ రాష్ట్ర నాయకులు

**హుజూర్ నగర్, మే 1 (జనంసాక్షి):** ప్రముఖ సాయిధ సమరయోధురాలు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరనారి కామ్రేడ్ పశ్యకన్నమ్మ అంత్యక్రియలో గురువారం హుజూర్ నగర్ లో జాతీయ రాష్ట్ర నాయకులు పాల్గొని ఘన నివాళి అర్పించారు. కొత్తగూడెం ఎమ్మెల్యే సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, జాతీయ మహిళా సమాఖ్య జాతీయ కార్యదర్శి డాక్టర్ రజిని, చంద్రా రాజేశ్వరరావు, ఫౌండేషన్ ఫర్ సోషల్ ప్రోగ్రెస్ ఉపాధ్యక్షురాలు చంద్ర సంధ్య, సెల్ఫ్ రాష్ట్ర సలహాదారు పరుచూరి జమున, రాష్ట్ర సలహాదారు, ఏపీ మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి దుర్గ భవాని, రాష్ట్ర మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పుస్తెల సృజన, తెలంగాణ సాయుధ పోరాట అమరుడు పశ్య కన్నమ్మ సోదరుడి దొంతి రెడ్డి శంబిరెడ్డి సతీమణి తిరుపతమ్మ, అఖిల భారత కిసాన్ సభజాతీయ కౌన్సిల్ సభ్యురాలు దేవ భక్తుని సంధ్య పాల్గొని నివాళు లర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాలుగా పేద వర్గానికి న్యాయం చేసేందుకే కన్నమ్మ కృషి చేశారన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎర్రజెండా ప్రాధాన్యత ఉన్నదంటే కామ్రేడ్ పశ్య కన్నమ్మ లాంటి నాయకత్వం వల్లనే అని పేర్కొన్నారు. ఆమె సేవలు విలువైనవని భవిష్యత్ తరాలకు మార్గదర్శకం చూపిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సైకిల్ యాత్రగా వెళ్లిన యువకులకు సైకిళ్ల పంపిణి

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** ఏప్రిల్ 27న వరంగల్ ఎల్కతుర్తిలో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు సూర్యాపేట జిల్లా కేంద్రం నుంచి మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సారధ్యంలో సైకిల్ యాత్రగా పలువురు పార్టీ యువ నాయకులు తరలివెళ్లారు. సైకిల్ యాత్రలో వెన్న రవితేజ రెడ్డి సహకారంతో ఉపయోగించిన సైకిళ్లను ఆ యాత్రలో పాల్గొన్న యువకులకు మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి చేతుల మీదుగా గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా యాత్రలో పాల్గొన్న యువకులతో పాటు వారికి సహకారం అందించిన వెన్న రవితేజ రెడ్డి, గాలి సాయి, చల్లా లక్ష్మీకాంత్ ను అభినందించారు.



# మే డే స్ఫూర్తితో కార్మికులంతా హక్కుల కోసం పోరాడాలి

## మండల వ్యాప్తంగా ఘనంగా మేడే ఉత్సవాలు..




తుంగతుర్తి మే 1(జనం సాక్షి) మే డే స్ఫూర్తితో కార్మికులందరూ తమ హక్కుల కోసం పోరాడవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోతు రాజారామ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో మేడే ఉత్సవా లకు హాజరై జెండా ఆవిష్కరించి మాట్లాడారూ మెయిన్ రోడ్డుపై ఎర్రజెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కార్మికులంతా ఐక్యమై తాము సాధించు కున్న కార్మిక చట్టాలను కాపాడుకోవాలని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా మే ఒకటో తేదీన కార్మికుల పండుగగా అన్ని గ్రామాలలో మేడేను జరుపుకుంటారని అన్నారు. ఆనాడు పని గంట లు తగ్గించాలని ఎంతోమంది రక్తాన్ని చిందిం చారని అన్నారు ఆ పోరాట పటిమతో కేంద్ర ప్రభుత్వం ఆలంబిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలపై మే డేస్ఫూర్తితో కార్మికులందరూ తమ హక్కుల కోసం పోరాడా లని అన్నారు నాడు పనిగంటలు తగ్గించాలి శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వాలని అమెరికా దేశంలోని చికాగో నగరంలో కార్మికులు సమావేశాన్ని ఏర్పాటు చేసుకుంటే పెట్టుబడిదారీ కింద పనిచేసే పోలీసు మూకలు కార్మికులపై అమానుషంగా కాలుపులు జరపడం ద్వారా నలుగురు కార్మికులు మృతి చెందారని వారి రక్తం లో నుండి తడిసిన జెండానే ఎర్రజెండాగా ఈనాడు పెట్టుబడిదారీ వ్యవస్థకు కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా పోరాడుతూ దోపిడీ లేని రాజ్యాన్ని కార్మిక రాజ్యాన్ని నిర్మించాలని లక్ష్యంతో మేడే స్ఫూర్తితో ఈ మేడే నిర్వహించు కొని రాబోయే కాలంలో కార్మికులంతా ఐక్యమై పోరాటాలు కొనసాగిస్తారని అన్నారు ఈ మేరకు సివిల్ సప్లై గోదాం వద్ద హమాలీ కార్మికులు భవన నిర్మాణ కార్మికులు ఆటో యూనియన్ కార్మికులు ట్రాక్టర్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు జండాలను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ గౌరవాధ్యక్షులు కోట రామస్వామి. పాల్వాయి పున్నయ్య. నరసయ్య. మల్లెపాక లక్ష్మయ్య. బానోతు సతీష్ తో పాటు సిపిఎం పార్టీ నాయకులు తాటి విజయమ్మ ఓరుగంటి అంతయ్య గడ్డం ఎల్లయ్య ఉప్పుల సోమయ్య గుడిపాటి వెంకయ్య ముత్తయ్య యాదగిరి మరియు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు మల్లయ్య శేఖర్ లింగయ్య అబ్బాస్ వెంకన్న శివ రైస్ మిల్ యూనియన్ అధ్యక్షుడు వెంకన్న మరియు హమాలీ కార్మికులు పాల్గొన్నారు.













హుజూర్ నగర్ పట్టణంలో ఘనంగా మేడే వేడుకలు

# కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక చట్టాలు రద్దు చేసే వరకు పోరాడుదాం

## ప్రగతిశీల యువజన సంఘం పట్టణ కార్యదర్శి పగడాల శివ




**భూదాన్ పోచంపల్లి, మే 1(జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం కార్మికులను అణిచివేయడానికి తీసుకొస్తున్న నాలుగు నల్ల చట్టాలు రద్దు చేసేంతవరకు పోరాడుదాం అని ప్రగతిశీల యువజన సంఘం పట్టణ కార్యదర్శి పగడాల శివ పిలుపునిచ్చారు. 139వ మే డే సందర్భంగా గురువారం రోజున భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో ఐ.ఎఫ్.టి.యు జెండాను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ అమెరికాలోని చికాగో నగరంలో కార్మిక హక్కుల కోసం పని గంటలు తగ్గింపు కోసం కార్మిక లోకం పారిశ్రామికవేత్తలు పెట్టుబడిదారులకు ఎదురు నిలిచి సమ్మె సైరన్ మోగించి రోడ్ల మీదికి వచ్చిన సందర్భంలో వారిపై అమానుషంగా కాల్పులు జరిపి కార్మికుల ప్రాణాలు తీశారని అయినా వెనక్కి వెళ్లకుండా కార్మికుల తమ హక్కుల కోసం పోరాడి పని గంటలు తగ్గించుకొని సెలవు దినాలను కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యు నాయకులు పోతగల నరసింహ, లక్ష్మీనారాయణ, ప్రసాద్, అరుణ్, సతీష్, మహేందర్, సతీష్, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# మేడేకు కదం తొక్కిన ఐఎన్‌టీయుసి కార్మిక సంఘాలు

**వేలాది మందితో కోదాడ పట్టణంలో ఘనంగాప్రపంచ కార్మికుల దినోత్సవం ఐ ఎన్ టి యు సి జెండాలతో భారీ ర్యాలీ**

**కోదాడ టౌన్ మే 01 ( జనంసాక్షి )**

కార్మికులకు అండ ఐ ఎన్ టి యు సి జండా అని టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి,ఐ ఎన్ టి యు సి కోదాడ ప్రాంతీయ అధ్యక్షులు మాజీ సర్పంచ్ పార సీతయ్య అన్నారు.గురువారం కోదాడ పట్టణంలో వేలాదిమంది కార్మికులతో ఐఎన్ టీయూసీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ ని హుజూర్నగర్ రోడ్డులో జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం కోదాడ పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో నిర్వహించిన భారీ మహాసభలో పారా సీతయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం పని గంటలు శ్రమకు తగిన వేతనం ఐ ఎన్ టి యు సి కృషితో అమలు చేసిందన్నారు.కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తుందని కార్మికులు ఐక్యంగా ఉండి ఐఎన్ టియు సి నాయకత్వంలో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి ల సహకారంతో కోదాడ డివిజన్ లో ఐ ఎన్ టి యు సి అనుబంధ కార్మిక యూనియన్లకు కార్యాలయ భవనాలతో పాటు, సంక్షేమ పథకాలన్నీ వర్తింప చేస్తామన్నారు.కాగా పట్టణంలో ఐ ఎన్ టి యు సి జండాలతో వందలాది మంది కార్మికులతో నిర్వహించిన ర్యాలీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతలపాటి శ్రీనివాసరావు, ఈదుల కృష్ణయ్య,వంటి పులి వెంకటేష్,లారీ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు రామినేని శ్రీనివాసరావు,పాలూరి సత్యనారాయణ,సైదా నాయక్,గరినే శ్రీధర్, షఫీ, బచ్చు అశోక్,పంది తిరపయ్య,బాజన్ ఐఎన్టియూసీ నాయకులు శ్రీను, మిల్లు డ్రైవర్ లు,పెయింటర్లు,బైక్ మెకానిక్ లు, గుమస్తా లు తదితరులు పాల్గొన్నారు.




# మాధవరెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**దేప శ్యాంసుందర్ ముదిరాజ్**

**చౌటుప్పల్ మే 1 (జనంసాక్షి)**





దివంగత మాజీ హోంశాఖ మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి జయంతి సందర్భంగా చౌటుప్పల్ మండలం దండు మల్కాపూర్ గ్రామంలోని బస్టాండ్ ఆవరణలో ఉన్న స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన నందమూరి యువసేన రాష్ట్ర నాయకులు, మాజీ వార్డు మెంబర్ దేప శ్యాంసుందర్ ముదిరాజ్ అనంతరం వారు మాట్లాడుతూ మాధవ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో చెరగని ముద్రవేశారని అన్నారు.అలాగే ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధికి మాధవరెడ్డి ఎనలేని కృషి చేశారన్నారు.ఈ కార్యక్రమంలో అభిమానులు దేప నాగేష్,బుర్ర అయోధ్య, యండి షాదిక్,పబ్బ శ్రీనివాస్, సుంకరి సత్యనారాయణ, పటేల్ వెంకట్ రెడ్డి,గుర్రం అంజయ్య,ఎలంకి వెంకటయ్య, రాచర్ల భద్రయ్య, చింతకింది బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.






# కార్మికుల శ్రేయస్సు లక్ష్యంగా భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ పోరాటం చేస్తుంది

**గౌడ్ చర్ల సత్యనారాయణ గౌడ్ బి ఆర్ టి యు నియోజకవర్గ ఇన్చార్జ్**

**బి ఆర్ టి యు ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు**

**తుంగతుర్తి మే 1(జనంసాక్షి)**

కార్మికుల హక్కుల కోసం, వారి సమస్యల కోసం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ సహకారంతో నియోజకవర్గ వ్యాప్తంగా భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ పోరాడుతుందని నియోజకవర్గ అధ్యక్షులు గౌడ్ చర్ల సత్యనారాయణ అన్నారు. గురువారం మండల కేంద్రంలో మేడే ఉత్సవాలను పురస్కరించుకొని కార్మిక పతాకాన్ని ఎగురవేసి అసువులు బాసిన కార్మికులకు నివాళులర్పించారు. అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ...అసంఘటిత రంగంలో పని చేసే కార్మికులకు పని భద్రత కల్పించాలని అన్నారు.అంగన్వాడి సిబ్బందికిఆశా కార్యకర్తలకు, గ్రామపంచాయతీ సిబ్బందికి జీతాలు పెంచిన ఘనత బిఆర్ఎస్ పార్టీదని అన్నారు. 50 మంది డ్రైవర్ కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ సహకారంతో రూ.38 లక్షల ప్రమాద బీమా చెక్కులు అందజేసినట్లు తెలిపారు. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు 3 వేల నుండి 4వేల మంది కార్మిక కుటుంబాలకు రూపాయ ఖర్చు లేకుండా లేబర్ కార్డులు అందజేసిన ఘనత డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ది అన్నారు.భారత రాష్ట్ర సమితిలో లేబర్ ఇన్సూరెన్స్ కార్డు కలిగి ఉండి సహజ,ప్రమాద మరణాల బాధితులకు 30 లక్షల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ చేతుల మీదుగా అందజేసినట్లు తెలిపారు. అనంతరం తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ సహకారంతో మండలంలోని 100 మంది కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, బి ఆర్ ఎస్ టి యు మండల అధ్యక్షుడు గడ్డం సోమేష్, కూరపాటి సోమేష్,బిఆర్ఎస్ మండల మహిళా కమిటీ అధ్యక్షురాలు తునికి లక్ష్మి,మల్లెపాక రాములు, పోలేపాక రాజేష్, జాజుగల్ల అంబేద్కర్, కొండగడుపుల వీరస్వామి,రమణ జయమ్మ, కనకయ్య, కోటేష్, వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వైద్య ఆరోగ్య ఉద్యోగుల
# సమస్యల పరిష్కారానికి కృషి

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**

మెడికల్ అండ్ హెల్త్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, వారికి ఎల్లవేళలా అండగా ఉంటామని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలో మెడికల్ హెల్త్ అసోసియేషన్ ఐఎన్ టియుసి 3194 యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఐఎన్ టియుసి జెండాను ఆవిష్కరించి మాట్లాడారు.ప్రజల ఆరోగ్యం కోసం సేవలు అందించే మెడికల్ అండ్ హెల్త్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు.ప్రతి సంవత్సరం మెడికల్ ఉద్యోగుల ఆధ్వర్యంలో జరిగే మేడే వేడుకలలో మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి పాల్గొనేవారని, ఈ సంవత్సరం కొంత అనారోగ్యం కారణంగా రాలేకపోయారని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కక్కిరేణి శ్రీనివాస్, చింతమల్ల రమేష్,తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, నాగుల వాసు, పందిరి మల్లేష్, గండూరి రమేష్,ఆలేటి మాణిక్యం,చెంచల నిఖిల్, నర్సయ్య యాదవ్, సంజయ్, యూనియన్ జిల్లా అధ్యక్షులు మనోజ్ రెడ్డి, దేశగాని పాపయ్య గౌడ్, సముద్రాల సూరి, శ్రీనివాస్,రాజ్ కుమార్, చంద్రశేఖర్ రాజు, రమేష్, ప్రేమ్ కుమార్, సైదులు, వెంకటరమణ, పద్మ, వీరమ్మ, సుభద్ర, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.



**అంగడిపేట సబ్ స్టేషన్స్ దృత్ కార్మికుల ఆధ్వర్యంలో ..**



# దుగ్యాల ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

**✧మండల టాపర్ గా నిలిచిన విద్యార్థిని అభినందించినజిల్లా విద్యాధికారి**

**✧ఉపాధ్యాయుల సమిష్టి కృషి ఫలితంగా 100% ఉత్తీర్ణత**

**పి.ఏ.పల్లి, మే 01(జనంసాక్షి)**

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో పి.ఏ.పల్లి మండలంలోని దుగ్యాల ఆదర్శ పాఠశాల విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ నకిరేకంటి శ్రీనయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.పి.ఏ. పల్లి మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించి మండల టాపర్ గా సత్తా చాటిన పున్న మణిదీప్ ను నల్గొండ విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి అభినందించడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా పాఠశాలలో 600 మార్కులకు గాను 500మార్కుల కు పైగా సాధించిన విద్యార్థులు పెరికేటి ధనశ్విని-541, పంగ ప్రియాంక -525,ఓర్సు అనురాధ-517, షేక్ ఆఫ్రిద్- 517 మార్కులు,రమావత్ లక్ష్మి ప్రణీతి-514 మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ నకిరేకంటి శ్రీనయ్య తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్ నకిరేకంటి శ్రీనయ్య తో పాటు పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ విజయ్ భాస్కర్,ఉపాధ్యాయులు వాసు, అల్తాఫ్,సురేష్,సునీత, పద్మావతి, సునీత,సరిత,విజయ, శ్రీకాంత్,గణేష్,గోపాల్ విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు మంచి మార్కులు సాధించడంతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

జనంసాక్షి

# బొజ్జగూడెంతండాలో ఘనంగా మేడే వేడుకలు



కోదాద,జనంసాక్షి: అనంతగిరి మండలం బొజ్జగూడెం తండ శివారులోని లంబాడి బావి స్టేజి వద్ద ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా ఏఐటీయూసీ జెండాను సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మేకల శ్రీనివాసరావు ఎగురవేసినారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు కార్మికుల పనిదినాలు 8గంటలు చేయాలని పరిశ్రమల యజమానులతో విరోచితంగా పోరాడిన సందర్భంలో అనేక మంది కార్మికులు అసువులు బాసినారని వారిని స్మరించుకుంటూ అప్పటి నుండి ఇప్పటి ఏఐటీయూసీ కార్మికుల పక్షాన పోరాడుతూనే ఉందని వారు పేర్కొన్నారు.ఏదైనా సందర్భంలో సంఘటిత,అసంఘటిత కార్మికులు మన హక్కులపై పోరాడాల్సి వస్తుందని, కార్మికులు నిరంతరం శ్రమజీవులు రెక్కడితే గాని డొక్కా ఆడదు అనే పరిస్థితి నేటికీ వారు అనుభవి స్తున్నారని ఈ సందర్భంగా వారు అన్నారు. 139వ ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా అయన కార్మికులందరికి మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో హమాలీ యూనియన్ కార్యదర్శి పోతురాజు సత్యనారాయణ, మిల్ డ్రైవర్స్ యూనియన్ కార్యదర్శి,ఎస్ కె సైదా, హమాలీ యూనియన్ ఉపాధ్యక్షులు పొలంపల్లి రాఘవులు,ఎస్.కె బాబు, సహాయ కార్యదర్శులు భుక్యా కోటేశ్వర రావు, గుగులోతు శ్రీనివాస్,హమాలీ మరియు మిల్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు బానోతు నాగులు, సుధాకర్,రాంబాబు, సైదా, నాగేశ్వరావు,బుజ్జి మరియు కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రధాని నరేంద్ర మోడీకి పాలాభిషేకం

భద్రాచలం మే 01 (జనంసాక్షి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం భాజపా మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కల తో పాటు కులగనన చేపట్టడానికి కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకున్న సందర్భంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి కి పాలాభిషేకం చేశారు. ఈ క్రమంలో భాజపా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగనన తప్పుల తడకగా చేసిందని, బీసీలను తక్కువ చూపిస్తూ మిగతా వర్గాలను ఎక్కువ చూపించడం జరిగినదని, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల బీసీలకు ఇతర వర్గాలకు మేలు జరుగుతుందని, దీనివలన ఉద్యోగ, రాజకీయ, రిజర్వేషన్లు అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుతుందన్నారు. కేంద్ర క్యాబినెట్లో 27 మంది ఓబీసీలు తొమ్మిది మంది ఎస్టీలు, 8 మంది ఎస్సీలు, 5 గురు మైనార్టీలు మొత్తం 60 శాతం మించి ఉన్నదన్నారు. ఎస్టి కి, ఎస్సీ కి చెందిన వారిని దేశ రాష్ట్రపతులుగా చేసిన ఘనత ఒక భారతీయ జనతా పార్టీకి మాత్రమే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కుంజాధర్మ, జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్. నాగబాబు, మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్. నాయకులు రామ్మోహన్రావు, పి. సి కేశవ, మహిళా నాయకురాలు కోటేశ్వరి, దేవరపల్లి వెంకటేశ్వర్లు, పేరం ఉపేందర్, బీజేవైఎం నాయకులు, ఏపీ అల్లూరి జిల్లా ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు చింత దుర్గారావు, ఎమ్మార్పీఎస్ నాయకులు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# పోరాటాల చైతన్య స్ఫూర్తి ఎంసీపీఐయు

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): పోరాటాల చైతన్య స్ఫూర్తి ఎంసిపిఐయు పార్టీ అని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న, జిల్లా కార్యదర్శి ఎస్.కె నజీర్ అన్నారు.గురువారం పలువురు యువకులు ఆ పార్టీలో చేరారు.జిల్లా కేంద్రంలోని భీమిరెడ్డి నరసింహారెడ్డి విగ్రహం వద్ద వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భీమిరెడ్డి నరసింహారెడ్డి, మద్దికాయల ఓంకార్ నాయకత్వంలో ఏర్పడిన ఎంసీపీఐయు పార్టీ నిత్యం ప్రజల సమస్యల కొరకు పోరాటాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జిల్లాలో పార్టీ నిర్వహిస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితులై చందుపట్ల పవన్, కళ్యాణ్, కనుకు సతీష్, చింత శ్యామ్, గుండె ప్రణయ్, చీమ శివతో పాటు పలువురు యువకులు పార్టీలో చేరినట్లు తెలిపారు.అనంతరం మే డే సందర్భంగా పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి నక్క శ్రీనివాస్, లింగంపల్లి పంచాయతీ రాజ్ ఏఐసిటియు డివిజన్ నాయకులు సోమగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# కార్మికులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

కోదాడ,జనంసాక్షి: నిత్యజీవితంలో శ్రమించే కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు పలు చట్టాలను అమలు చేస్తున్నాయని, వాటి గురించి కార్మికులు అవగాహన పెంచుకొని వాటిని వినియోగించుకోవాలని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి కె. సురేష్ అన్నారు.మే డే సందర్భంగా గురువారం కోదాడ కోర్టులో మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో కార్మిక చట్టాలపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కార్మికుల పని గంటలు, వేతనాలు వంటి అంశాలపై పలు చట్టాలు ఉన్నాయన్నారు.కార్మిక చట్టాల గురించి అవగాహన పెంచుకొని తమ హక్కులు సాధించుకోవాలని కోరారు.కార్మికుల హక్కులు సాధన కోసం ఉచిత న్యాయ సహాయాన్ని పొందవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి,ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, కోశాధికారి కోదూరు వెంకటేశ్వర రావు, కార్యవర్గ సభ్యులు యడ్లపల్లి వెంకటేశ్వర్లు, చలం, హుస్సేన్, ధనలక్ష్మి, సీనియర్ న్యాయవాదులు వేజెళ్ల రంగారావు, గట్ల నరసింహారావు, రాజన్న, మందా వెంకటేశ్వర్లు, హేమలత, దొడ్డ శ్రీధర్, గోవర్ధన్, కోర్టు సిబ్బంది పలువురు కార్మికులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



మర్రిగూడ, మే 1(జనంసాక్షి) అప్పుల బాధతో తాళలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం శివన్నగూడ గ్రామంలో చోటు చేసుకుంది, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఐతరాజు మహేష్, వయసు 31, హైదరాబాద్ లో సెంట్రింగ్ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించే క్రమంలో 5 లక్షల వరకు అప్పు చేసినట్లు సమాచారం, గత ఆరు నెలల నుండి శివన్నగూడెం గ్రామంలోనే ఉన్నట్లు సమాచారం క్రమంలోని అప్పులు ఇచ్చిన వ్యక్తులు వేధింపులకు గురి చేయగా వేధింపులు తాళలేక గురువారం మధ్యాహ్నం 3 గంటల ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం, మృతునికి భార్య, ఒక కూతురు ఉంది, ఇంకా పూర్తి సమాచారం తెలియవలసి ఉంది.

# ఘనంగా మేడే

హుజూర్ నగర్, (జనంసాక్షి): పట్టణంలో ఐ ఎన్ టి సి ఆధ్వర్యంలో యరగాని నాగన్న గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన కార్మిక దినోత్సవం మేడే వేడుకల్లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున రావు రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ జెండాను ఎగురవేశారు.



# ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మేడే

హుజూర్ నగర్, మే 1 (జనంసాక్షి): తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ ఫెడరేషన్ హుజూర్ నగర్ మండల శాఖ ఆధ్వర్యంలో మేడే ను ఘనంగా నిర్వహించారు. గురువారం ఈ కార్యక్రమానికి యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చికూరి రామచంద్రయ్య, యూనియన్ గౌరవ అధ్యక్షులు డ జక్కుల నాగేశ్వరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జేష్ట వేణి, సత్యనారాయణలు పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం యూనియన్ గౌరవ అధ్యక్షులు జక్కుల నాగేశ్వరావుని ఇటీవల హుజూర్నగర్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గా ఎన్నికైన సందర్భంగా యూనియన్ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎర్రమళ్ళ సైదారావు, ప్రధాన కార్యదర్శి మట్టపల్లి సైదులు, ఉపాధ్యక్షు లు మద్దెల వీరబాబు, కార్యవర్గ సభ్యులు జల్లా రవి, చంటూ లక్ష్మీనారాయణ, దాసరి వీరబాబు, కోటయ్య, గౌస్, ఉపేందర్, నరసింహారావు, నరేష్, నరసింహచారి పాల్గొన్నారు.



# ఐక్యతకు నిదర్శనం మేడే..

**సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు**



**మణుగూరు, మే 01 (జనంసాక్షి):** కార్మికుల శ్రమను దోచుకుంటూ బానిసత్వంగా చేస్తూ పనికి తగ్గ వేతనం చెల్లించకుండా వెట్టి చాకిరీ చేయిస్తున్న వారిని విముక్తి చేయడం కోసం కార్మికుల దినోత్సవం జరుపుకుంటున్నా మని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య చారి అన్నారు. గురువారం బొగ్గు ముఠా కార్యాలయం లో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య చారి జెండా ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మణుగూరు మండలం పట్టణంలో సిపిఐ ఆధ్వర్యంలో 139 వ మేడే ఉత్సవాలు గ్రామ గ్రామాన ,బస్తీలలో ,వాడలలో పెద్ద ఎత్తున జెండా పండుగను ఘనంగా నిర్వహించా మన్నారు. మండలంలో సుమారు 60 చోట్ల మే డే జెండా లను ఎగురవేశారు. ...1886 ముందు కార్మికులను వెట్టి చాకిరీ చేయిస్తూ 18 గంటల పని విధానం అమలు చేసేవారని ,కార్మికుల శ్రమను దోచుకుంటూ బానిసత్వంగా మార్చేవారని ,కనీసం తమ భార్య పిల్లల్ని చూసుకునే భాగ్యం కూడా లేకుండా చేసేవారని ,ఈ విధానాలను నిరసిస్తూ కార్మికులు ఐక్యంగా అమెరికాలోని చికాగో నగరంలో పెద్దఎత్తున ఆందోళన చేశారు. అనేకమంది ఈ ఆందోళనలో కాల్పుల్లో గాయపడి చాలా మంది అమర వీరులు మరణించారు. మరణించిన అమరవీరుల రక్తంతో చెందిన జెండా నే మే డే అని అన్నారు. ఈ సంఘటన జరిగిన తర్వాత ప్రభుత్వం దిగి వచ్చి కార్మికుల పని గంటలు ,డిమాండ్ల ను ప్రభుత్వం అంగీకరించడం జరిగిందన్నారు. నాటి నుండి మే 1న మే దే గా కార్మిక దినంగా ప్రపంచ కార్మికుల పండుగ గా జరుపుకుంటా రని అని వారు అన్నారు. ఈరోజు మేడే కార్య క్రమంలో పాల్గొన్న మీ అందరికీ శుభాకాంక్షలు తెలియ జేస్తూ కార్మిక హక్కుల కోసం ముందుకు నడవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి ,పినపాక నియోజకవర్గం కార్యదర్శి ఎస్. పుల్లారెడ్డి ,మండల కార్యదర్శి జంగం మోహన్ రావు ,పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ జిల్లా సమితి సభ్యులు ఎస్ కే సర్వర్ ,సోందే కుటుంబరావు ,ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ,వై రామ్ గోపాల్, ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్ష కార్యదర్శులు రాయల భిక్షం, గడ్డం వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ ఎడారి రమేష్ ,మహిళా సమైక్య మండల అధ్యక్ష కార్యదర్శులు బోలగాని సమ్మక్క, దుబ్బాక నిర్మల ,కోడిమల సుజాత, మాజీ ఎంపిటిసిలు లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ బాడిస సతీష్ ,కార్యవర్గ సభ్యులు జక్కుల రాజబాబు తోట రమేష్ కొత్తపల్లి సీతారాములు, శ్రీకాకుళం వీరమల్లు ,ఆధర్ల రాములు, భీమరాజు కృష్ణ, వేర్పుల నరేష్ బోసేటి సంపత్, లింగస్వామి, ఎస్ డి ఉమర్, ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు వంకరాములు ,తీగల వెంకన్న మల్లేష్,, టాటా మ్యాజిక్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు చారి ,సతీష్, మంద కోటి , ఐతన బోయిన వెంకన్న, కణితి సత్యనారాయణ, వజ్జ వెంకటే శ్వర్లు, వంగ పాపయ్య యూనియన్ నాయ కులు రామ్ నర్సయ, హిమం, సురేందర్ ,ఆవుల నాగరాజులి తదితరులు పాల్గొన్నారు.



# కార్మిక హక్కులకై సమైక్యంగా పోరాడుదాం

**మేడే సందర్భంగా కె రంగారెడ్డి పిలుపు**

**భద్రాచలం మే 0 1 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్మిక హక్కులకు సమైక్యంగా పోరాడుదా మని భద్రాచలం అశోక్ నగర్ కాలనీలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కార్యాలయం, అదే కాలనీ సెంటర్లో జరిగిన ఉత్సవాల్లో మాస్ లైన్ పార్టీ రాష్ట్ర నాయకులు కే రంగారెడ్డి పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారం చేపట్టాక పచ్చి కార్మిక వ్యతిరేక ఫాసిస్ట్ విధానాన్ని అనుసరిస్తుందని ఆయన అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న 39 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లు పేరిట తీసుకువచ్చి పని భారం పెంచిందని, జీతాలు తగ్గించిందని సంఘం పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కు లేకుండా చేస్తున్నారని రంగారెడ్డి విమర్శించారు. ఇట్టి విధానాలను కార్మిక వర్గం సమైక్యంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు కే కల్పన, డివిజన్ నాయకుడు మునిగేలా శివ ప్రశాంత్, దాసరి సాయి, భాస్కర్, సుక్కన్న, సుజాత శారద, బుజ్జక్క, మహేశ్వరి, సత్యవతి, చారి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# క్విజ్ పోటీల బహుమతుల ప్రధానం



**బూర్గంపహాడ్ మే 01 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం తాళ్లగొమ్మూరు సత్యనారాయణ స్వామి ఆలయంలో శ్రీ గాయత్రి జ్యోతిష్య కేంద్రం క్విజ్ కాంపిటీషన్లో పాల్గొన్న పార్టిసిపెంట్స్ కి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం లో మొదటి బహుమతి జాదవుల అనిత, రెండవ బహుమతి గడదాసు భానుచందర్, మూడవ బహుమతి దాసరి స్రవంతి కి బహుమతులు అందజేశారు. శ్రీ గాయత్రి జ్యోతిష కేంద్రం వ్యవస్థాపకులు దేవులపల్లి సాయి కిరణ్ శర్మ మాట్లాడుతూ ఇప్పటి వరకు టర్మ్ - 1,2,3 విజయవంతంగా పూర్తి అయ్యాయని, త్వరలోనే టర్మ్ - 4 కూడా మొదలవుతుందని, ప్రతి ఒక్కరూ ఇలాంటి అధ్యాత్మికమైన క్విజ్ పోటీల్లో పాల్గొని పురాణాల మీద అవగాహన పెంచు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పరశురాం పరివార్ తెలంగాణ రాష్ట్రం అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దేవులపల్లి సాయి కిరణ్ శర్మ, కరకు ప్రసాద్, హనుమంతు, కల్యాణ్, బాలకృష్ణ, గోవర్ధన్, విజయ్, జయ, ప్రమీల, లక్ష్మీ, ఇందు, వేనీల తదితరులు పాల్గొన్నారు.



# సాయిబాబా గుడి పాలకవర్గ ప్రమాణ స్వీకారం

- **పాల్గొన్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు**
- **డిసిసి అధ్యక్షులు పోదెం వీరయ్య**

**భద్రాచలం మే 01 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం సాయిబాబా గుడి పాలకవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మన్, డిసిసి అధ్యక్షులు పోదెం వీరయ్య పాల్గొన్నారు. భద్రాచలం నియోజకవర్గం భద్రాచలం కూనవరం రోడ్డులో శ్రీ సాయిబాబా గుడి పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మన్,డిసిసి అధ్యక్షులు పోదెం వీరయ్య పాల్గొన్నారు. సాయిబాబా గుడి పాలకవర్గ అధ్యక్షులుగా కొమ్మనపల్లి ఆదినారాయణ, కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ కార్మికుల ఐక్యత చాటాలి

**- ఘనంగా మేడే వేడుకలలో సిపిఐ**

బూర్గంపహాడ్ మే 0 1 (జనంసాక్షి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక రాజీవ్ నగర్ కాలనీలో అంబేద్కర్ సెంటర్, సిపిఐ ఆఫీస్ ముందు సారపాక ప్రధాన కూడలి, లక్ష్మీపురం పీమాకిన్ కంపెనీ ముందు, ఇతర పార్టీ శాఖల్లో మేడే ఘనంగా నిర్వహించారు. సిపిఐ జిల్లా సమితి సభ్యులు పేరాల శ్రీనివాసరావు, ఐటిసి పిఎస్ పి డి. ఏ ఐ టి యు సి ప్రధాన కార్యదర్శి సింగంనేని ప్రసాదు మాట్లాడుతూ సెంటర్లో సంఘటిత అసంఘటిత కార్మికులు కు ముందుగా 139 వ మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. రోజుకు 18 గంటల పని సమయాన్ని 8 గంటలకు తగ్గించాలని 1886 వ సంవత్సరం అమెరికాలో చికాగో నగరం లో హే మార్కెట్ లో జరిగిన కార్మికుల ప్రదర్శన ఈ మేడే పుట్టకకు పునాది వేశారు. చికాగో నగరం లో చనిపోయిన కార్మికుల గుర్తుగా మే 1 న కార్మికుల దినోత్సవం గా జరుపుకోవాలని ప్రపంచ దేశాలు ఒప్పందం చేశాయన్నారు. ప్రపంచ కార్మికులారా ఏకంకండి, అమరులారా మీ ఆశయాలను సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్షులు ఎండి సాజిద్, స్వామి గౌడ్, బర్ల వెంకటేశ్వర్లు, జహీర్, కోటమర్తి శ్రీనివాస్, నవీన్, సద్దాం, గంటా నరసింహారావు, సీత, శివ, లక్ష్మి, వెంకట్రావు, కాంట్రాక్ట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ మేడే వేడుకల్లో యారం పిచ్చిరెడ్డి




**బూర్గంపహాడ్ మే 01 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మేడే సందర్భంగా హైదరాబాద్ రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకల్లో మినిమం వేజ్ బోర్డ్ మెంబర్ ఐ టి సి ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని శాలువాతో సత్కరించి భద్రాచల సీతారామచంద్ర స్వామి ప్రతిమను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మినిమం వేజ్ బోర్డు చైర్మన్ జనక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు.

# అమరవీరుల ఆశయాన్ని ముందుకు తీసుకెళ్దాం



**బూర్గంపహాడ్ మే 0 1 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలంలో సిపిఎం పార్టీ, సిఐటియు ఆధ్వర్యంలో మేడే ను ఘనంగా నిర్వహించారు. మండలంలో 20 కేంద్రాలలో జెండాలను ఆవిష్కరించారు. సారపాక సెంటర్లో నిర్వహించిన ర్యాలీ లో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ పాల్గొని వారు మాట్లాడుతూ ప్రపంచ కార్మికులు సాధించుకున్న 8 గంటల పనిని, హక్కుల్ని కేంద్రం బిజెపి ప్రభుత్వం 12 గంటలకు పెంచుతున్నారని అన్నారు. 39 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మికులు హక్కుల్ని కాలరా స్తుందని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని నిరుపేద వ్యవసాయ కార్మికులకు లేకుండా దూరం చేసే విధంగా ప్రయత్నిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాపినేని సరోజిని, అబిదా, భయ్యా రాము, రాయల వెంకటేశ్వర్లు, పాండవుల రామనాథం, కనకం వెంకటేశ్వర్లు, గుంటుక కృష్ణ , పాషా, హుస్సేన్ పి చంద్రరావు, ధర్మ మరియమ్మ, నాగమణి, మీనా, నిమ్మల అప్పారావు, అంకుశం, శ్రీను, మల్లయ్య, శ్రీను, రమణయ్య, బిక్కి, బిచ్చు, తదితర యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.

# నల్ల చట్టాలు రద్దు చేసేవరకు పోరాటాన్ని ఆపేది లేదు

✧ బ్రహ్మాచారి, బండారు శరత్ బాబు ఎం బి నర్సారెడ్డి ✧ కార్మికుల ఐక్యతను చాటిన మేడే..

**భద్రాచలం మే 01 (జనంసాక్షి) :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- కార్మిక చట్టాలను కాలరాస్తూ హక్కులను తుంగలో తొక్కుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నల్ల చట్టాలు రద్దు చేసేంతవరకు కార్మిక పక్షాన పోరాటాలను ఆపేది లేదని సిఐటియు జిల్లా అధ్యక్షులు కొలగాని బ్రహ్మాచారి, పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు ఎం. బి నర్సారెడ్డి లు స్పష్టం చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో మే డే 139 వ వేడుకలను పట్టణవ్యాప్తంగా కార్మికుల అడ్డాల వద్ద అట్టహాసంగా ఆటపాటలతో ఉత్సాహంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని విజయవాడ చెండుపాటి లారీ ట్రాన్స్పోర్ట్ కార్యాలయం ముందు చెన్నుపాటి హమాలీలు, ఇండస్ట్రియల్ ఏరియాలో మోటర్ మెకానిక్ ఫౌండ్రి వర్కర్స్ యూనియన్, పండ్ల వర్తక సంఘం ఫుట్పాత్ వర్కర్స్ యూనియన్, ఫారెస్ట్ ఆఫీసర్ వద్ద, షాప్ ఎంప్లాయిస్ యూనియన్ల, ఆయా కార్మిక అడ్డాల వద్ద, ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్, విద్యుత్ కార్యాలయం ముందు, శ్రీ వెంకటేశ్వర కార్పెంటర్స్ యూనియన్, టీఎస్ ఆర్టీసీ ఎస్డబ్ల్యుఎఫ్, ఆర్టీసీ



బస్టాండ్ వద్ద, ప్రభుత్వ ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికులు, గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో, భవన నిర్మాణ కార్మికుల సంఘం, పట్టణంలోని ప్రధాన కోడళ్ళలో, భవన నిర్మాణ కార్మికులు, పెయింటర్స్ యూనియన్, పట్టణవ్యాప్తంగా అన్ని కార్మిక వాడలలో సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన 139 వ మేడే ఉత్సవాలలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు కొనగాని బ్రహ్మాచారి పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు జిల్లా ఉపాధ్యక్షులు ఎం బి నర్సారెడ్డిలు మాట్లాడుతూ చికాగో నగరంలో హక్కుల కోసం ఉద్యమించి తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల రక్తంతో తడిసిన ఎర్రజెండా కార్మికులకు అండ అని స్పష్టం చేశారు. స్కీం వర్కర్లకు కనీస వేతనాన్ని అమలు చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కాక కార్మికులను విస్మరిస్తుందని, ఇచ్చిన హామీ నిలబెట్టుకోకపోతే కార్మికుల ఆగ్రహానికి బలికాక తప్పదని హెచ్చరించారు. భద్రాచలం పట్టణవ్యాప్తంగా నిర్వహించిన ఈ మేడే వేడుకలలో సిఐటియు నాయకులు, పార్టీ నాయకులు, అనేక యూనియన్ల నాయకులు, పెద్ద ఎత్తున శ్రామిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# కదం తొక్కిన ఏఐటియుసి కార్మికులు

**139వ మేడే సందర్బంగా జిల్లా కేంద్రంలో ఘనంగా మే డే దినోత్సవం**

**భువనగిరి టౌన్, మే 1(జనంసాక్షి)**
కార్మిక వర్గాన్ని కట్టు బానిసత్వానికి గురిచేసే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కొడ్ల రద్దుకై మేడే స్ఫూర్తితో పోరాటాన్ని తీవ్రతరం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం డి ఇమ్రాన్ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ రోజున 139వ మేడే సందర్భంగా కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా ప్రభుత్వ హాస్పిటల్, సివిల్ సప్లై హమాలి యూనియన్, కొత్త వ్యవసాయ మార్కెట్ హమాలీ యూనియన్, కొత్త బస్టాండ్ వద్ద ఘట్కేసర్ రూట్, టాటా మ్యాజిక్ ఉప్పల్ రూట్, యాదగిరిగుట్ట రూట్, టాటా మ్యాజిక్ మోత్కూర్ రూట్, వలిగొండ, తొక్కపూర్ రూట్, స్వర్ణగిరి ఆటో యూనియన్ హైదరాబాద్ చౌరస్తా ఆటో యూనియన్ అడ్డాల వద్ద ఏర్పాటు చేసిన ఏఐటీయూసీ జెండాలను ఆవిష్కరించి భువనగిరి లో ర్యాలీ నిర్వహించిన అనంతరం కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ మాట్లాడుతూమోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20 న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను దేశ కార్మిక వర్గం నిర్వహిస్తుందని ఈ సమ్మెలో కార్మికులు, ఉద్యోగులు, అన్ని రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని అయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు సామల భాస్కర్, ముంతాజ్ బేగం, బాగల వసంత, వల్దస నరసింహ, ముదిగొండ బస్వయ్య, గౌరవంతల శ్రీను, కొత్త కృష్ణ, గుర్రాల శీను, ఏడ్ల నరేష్, మర్రిపల్లి సాయి, ఎండీ సల్మాన్, బోయిని బిక్షపతి, ఎండీ షరీఫ్, విజయలక్ష్మి, కృష్ణ, శారద, నాగరాణి, ఉమరాణి, కరీం, జగన్, అందె కృష్ణ, నరేష్, చంద్రయ్య తదితర 300 మంది కార్మికులు మే డే కార్యక్రమాల్లో పాల్గొన్నారు.




# వాటర్ సప్లై వర్కర్స్ సేవలు మరువలేనివి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు నిత్యం నీటి సరఫరా చేస్తున్న వాటర్ సప్లై వర్కర్స్ సేవలు మరువలేనివని సూర్యాపేట వ్యవసాయ



మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.గురువారం మే డే సందర్భంగా పట్టణంలోని వాటర్ వర్క్స్ కార్యాలయం నందు జరిగిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఐఎన్ టియుసి జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో కూడ పట్టణంలోని అన్ని వార్డులలో నీటి కొరత రాకుండా సమన్వయంతో పని



చేస్తూ నీటి ట్యాంక్ లను నింపుతూ, ప్రజలకు నీటి సరఫరా చేస్తున్నారని అన్నారు.మున్సిపల్ వాటర్ వర్క్స్ సిబ్బందికి మేడే శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వాటర్ సప్లై వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు చెరుకు వేణు, కార్యదర్శి గుండా నాగరాజు, కోశాధికారి పటాని శ్రీనివాస్, సయ్యద్ సమి, దుబాయ్ శ్రీను, సురేందర్ రాజు, సంద్రబోయిన వెంకన్న, నిరంజన్ రెడ్డి, వేణు, అర్వపల్లి, నాగమణి, సోమమ్మ, ఝాన్సి, శాంత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మేడే కార్యక్రమాలు

**మేళ్లచెరువు (జనంసాక్షి)**
మేళ్లచెరువు మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.ఈ సందర్భంగాజ. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వట్టేపు సైదులు జండా ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతూ పెట్టుబడిదారు దేశం అమెరికా దేశంలో చికాకు నగరంలో కార్మికులు రోజుకు 18 గంటలు పనిచేయలేము రోజుకి 8 గంటలు పని దినాలు కావాలని కనీస వేతనాలు అమలు చేయాలని వెట్టిచాకేరి పోవాలని సామ రస్యంగా నిరసన తెలియజేస్తున్న కార్మికులపై అక్కడున్న పెట్టుబడు దారులు భూసాములు కార్మికుల మీద కాల్పులు జరపడం జరిగింది. ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గం ఈ మేడేను ఘనంగా నిర్వహించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం . ప్రజాసంఘాల మండల నాయకులు గుండు సైదులు. బద్దుల సైదులు. సాదు వెంకన్న. మేడిపల్లి అశోక్ .బావని ఆదినారాయణ .నాగుల మేర. నరసింహ. జబ్బార్. ఇస్మాయిల్. అశోక్. జే వెంకటేశ్వర్లు. వినోద్. శ్రీను. సైదులు. భూలక్ష్మి. కుమారి.తదితరులు పాల్గొన్నారు.




# కార్మిక సంక్షేమ ప్రభుత్వం బీఆర్ఎస్

- తెలంగాణ ఉద్యమంలో కార్మికవర్గం నిర్వహించిన పాత్ర ఎనలేనిది
- బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**పి.ఏ.పల్లి,మే 01,(జనంసాక్షి)**
బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగింది అని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం మేడే సందర్భంగా పి.ఏ.పల్లి మండలం రంగారెడ్డి గూడెం స్టేజీ వద్ద జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కార్మికవర్గం నిర్వహించిన పాత్ర ఎనలేనిది అని ఆయన అన్నారు.కరోనా కాలంలో సంఘటిత అసంఘటిత రంగాల కార్మికులను ఆదుకున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని, నాయకుడు కేవలం కేసీఆర్ అని తెలిపారు.చారిత్రాత్మక మేడే స్ఫూర్తితో,బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కార్మిక హక్కుల కోసం అడుగడుగునా నిలిచింది అని ఆయన అన్నారు. తెలంగాణను పారిశ్రామిక ఆదర్శంగా నిలబెట్టి, లక్షల మందికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది అని ఆయన అన్నారు.మహిళా కార్మికులకు ప్రత్యేక సౌకర్యాలు, భద్రత కల్పించి సాధికారతను పెంచడం జరిగింది అని ఆయన గుర్తు చేశారు.కార్మికుల త్యాగాలకు నివాళిగా,కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడతాం అని ఆయన తెలిపారు.చెమట బొట్టే.. చరిత్రకు



ఆధారం,శ్రామికులే చరిత్ర నిర్మాతలు, కార్మికులే సంపద సృష్టికర్తలు అని ఆయన అన్నారు.కార్మికుల రెక్కల కష్టం జాతి సంపదను సృష్టిస్తుంది అని వారి త్యాగం వెలకట్టలేనిది అని ఆయన కొనియాడారు. శ్రామికులకు బోనస్‌లు,ఉద్యోగ భద్రత,మెరుగైన సౌకర్యాలతో గౌరవించడం జరిగింది అని ఆయన గుర్తు చేశారు.టిఎస్ ఆర్ టి సి కార్మికులకు జీత భత్యాల పెంపు,ఆరోగ్య బీమా వంటి సంక్షేమ పథకాలతో భరోసా కల్పించడం జరిగింది అని ఆయన అన్నారు.ఆటో డ్రైవర్లు,అసంఘటిత కార్మికులకు ఆర్థిక సహాయం,సంక్షేమ బోర్డులతో బిఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉన్నది అని ఆయన అన్నారు.కాంగ్రెస్ ఎన్నికల హామీ ప్రకారం ఆటో కార్మికులకు సంవత్సరానికి 12000 వెంటనే అందించాలి అని ఆయన డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకి కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ఎన్నిక హామీలు అయిన అంగన్వాడీ,ఆశా వర్కర్స్,ఫీల్డ్ అసిస్టెంట్ లకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎల్గూరి వల్లపు రెడ్డి, కార్మిక నాయకుడు కృష్ణయ్య, అర్వపల్లి నర్సింహ,మాద సుధాకర్ గౌడ్,ఎర్ర యాదగిరి,బొడ్డుపల్లి మహేందర్, రాయన బోయిన శ్రీను,గొలి గిరి,రమావత్ దామోదర్, రమావత్ తులసి రామ్,వెంకన్న,ప్రదీప్, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.




## వేసవిలో దాహార్తిని తీర్చడం అభినందనీయం

### వంటిపులి గోపయ్య అన్నపూర్ణమ్మ ట్రస్ట్ సేవలు అభినందనీయం

**కోదాడ టౌన్ మే 01 (జనంసాక్షి)**

మండు వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు వంటిపులి గోపయ్య అన్నపూర్ణ ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని మార్కెట్ కార్యాలయం ఎదురుగా ఏర్పాటుచేసిన చలివేంద్రం వద్ద మండుటెండలో వెళ్లే బాటసారులకు గోపయ్య అన్నపూర్ణమ్మల కుమారుడు వంటిపులి వెంకటేష్ తో కలిసి తాగునీటిని అందించి మాట్లాడారు. వేసవిలో పాదచారులు, వాహనదారుల దాహార్తిని తీర్చేందుకు పట్టణంలో రద్దీగా ఉండే ప్రదేశాల్లో ఎంతో ఖర్చుపెట్టి ఎవరూ చేయని విధంగా ఏడు చోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేసి వంటి పులి గోపయ్య అన్నపూర్ణమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ వంటిపులి ప్రేమ్ కుమార్ చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో కంపాటి శ్రీను, కాంపాటి పుల్లయ్య సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## చిందిన నెత్తుటి సాక్షిగా హక్కులు సాధనకై
# శ్రామికవర్గానికి అండ ఎర్రజెండానే

- ఘనంగా మే డే వేడుకలు
- రావులపల్లి రవికుమార్

**భద్రాచలం మే 0 1 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- చిందిన నెత్తుటి చుక్కల సాక్షిగా శ్రామిక హక్కులు సాధించుకోవాలని, కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం నల్లచట్టాలను భేషరతుగా వెనక్కు తీసుకోవాలని, శ్రామికవర్గానికి ఏకైక అండ ఎర్రజెండా మాత్రమే అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్ అన్నారు. మే డేని పురస్కరించుకుని గురువారం భద్రాచలంలో ఎర్రజెండాలు రెపరెపలాడాయి. ఆయా కేంద్రాల్లోని సిపిఐ, ఏఐటియూసి జెండాలను ఎగురవేశారు. సిపిఐ డివిజన్ కార్యాలయం ఎదుట, కారు స్టాండ్, బస్టాండ్ అవుట్ గేట్ ఆటో స్టాండ్ రావులపల్లి రవికుమార్ ఎర్రజెండా ఎగురవేశారు. పట్టణ సమితి ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు మీసాల భాస్కర్ రావు, ఇండస్ట్రీయల్ ఏరియాలో వాతాడి దుర్గారావు, జగదీష్ కాలనీలో గుంజా రామారావు, లంబాడీ కాలనీలో ఏను సిపిఐ, ఏఐటియూసి ఎర్రజెండాలు ఎగురవేశారు. ఈ సందర్భంగా రావులపల్లి రవికుమార్ మాట్లాడుతూ కార్మికుల



తమ హక్కులు సాధించుకునేందుకు చికాగోలో మే 1వ తేదిన చేసిన భారీ ర్యాలీలో అనేక మంది ప్రాణాలు కోల్పోయారని, ఆ నాడు చిందిన నెత్తుటి ధారలలో తడిసిన ఎర్ర గుడ్డలే ఈ ఎర్ర జెండా అని అన్నారు. పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకోవచ్చని చెప్పారు. కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కాలరాసి నాలుగు నల్లచట్టాలను తెచ్చిందని, వాటిని వెనక్కు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ టౌన్ కన్వీనర్ మారెడ్డి శివాజీ, ఏఐటియూసి కన్వీనర్ కంబంమెట్టు శ్రీనివాస్, మహిళా సమాఖ్య కన్వీనర్ బేరు వరలక్ష్మీ, ఎస్వీఎస్ నాయుడు, భద్రాద్రి వెంకటేశ్వరరావు, కరెడ్ల సురేష్ నాయుడు, త్రిమూర్తులు, మహేష్, కొండబాబు, కిలిమి ఎల్లారెడ్డి, కుమారి, వెంకటమ్మ, వెంకన్నతో పాటు కారు, ఆటో స్టాండ్ కార్మికులు, ఏరియా ఆస్పత్రి శానిటేషన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పాలవరంలో ఘనంగా మేడే వేడుకలు

**కోదాడ,జనంసాక్షి:**

అనంతగిరి మండల పరిధిలోని పాలవరంలో ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా రైతు కూలీ సంఘం కార్యదర్శి మట్టపల్లి అంజయ్య కార్మికులతో కలిసి జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల పనిదినాలు 8గంటలు చేయాలని పరిశ్రమల యజమానులతో విరోచితంగా పోరాడిన సందర్భంలో అనేక మంది కార్మికులు అసువులు బాసినారని వారిని స్మరించుకుంటూ అప్పటి నుండి ఇప్పటి వరకు రైతు కూలీ సంఘం కార్మికుల పక్షాన పోరాడుతూనే ఉన్నదని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. నక్సలైట్లపై కర్రెగుట్టలో జరుగుతున్నటువంటి కాల్పులను పోలీసులు వెంటనే విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఏదైనా సందర్భంలో సంఘటీత,అసంఘటీత కార్మికులు మన హక్కులపై పోరాడాల్సి వస్తుందని, కార్మికులు నిరంతరం శ్రమజీవులు రెక్కడితే గాని డొక్కా ఆడని పరిస్థితి నేటికీ వారు అనుభవిస్తున్నారని అన్నారు. 139వ ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా అయన కార్మికులందరికి మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మట్టపల్లి సిద్దయ్య,మొక్క శ్రీను, రెడ్డిమళ్ల వెంకటేశ్వర్లు,జిలకర జమాల్, బెల్లంకొండ సైదులు, నెంబర్ అంజయ్య, జి.శ్రీను, రామాంజనేయులు, ఎం. ఉపేందర్, మోత్కూరు పుల్లాచారి, అనంతల బలరాం, ఎలంధర్, లక్ష్మీ నారాయణ, ఎరకల ఉపేందర్, కిరణ్, నరసయ్య బాలు, ఉమామహేష్, వెంకట నారాయణ, కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.



## కల్లూరులో అభిమానుల ఆధ్వర్యంలో కోలాహలంగా పసుమర్తి చంద్రావు జన్మదిన వేడుకలు

**కల్లూరు మే 01 (జనంసాక్షి):**

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి చందర్రావు జన్మదిన వేడుకలను కల్లూరులో కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానుల ఆధ్వర్యంలో గురువారం అత్యంత కోలాహలంగా నిర్వహించారు. కల్లూరు లోని నూతన బస్టాండ్ ప్రాంగణంలో అభిమానుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పసుమర్తి జన్మదిన వేడుకల లో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ దేవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీగా తరలివచ్చిన పసుమర్తి అభిమానులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల సమక్షంలో పసుమర్తి చందర్రావు చేత కేక్ కట్ చేపించారు. అభిమానులు కేక్ తినిపిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. నిరంతరం ప్రజలతో మమేకమై ఉంటూ సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగి ప్రజా సమస్యల పరిష్కారానికి పరితపించే ప్రజానాయకుడు పసుమర్తి చందర్రావు అని అభిమానులు కొనియాడారు. ఈ సందర్భంగా కల్లూరు బస్టాండ్ లో ప్రయాణికులకు, ఆర్టీసీ సిబ్బందికి, అభిమానులు కార్యకర్తలకు మజ్జిగ ప్యాకెట్లు పులిహోర పంపిణీ చేశారు తదుపరి గవర్నమెంట్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, మజ్జిగ, పులిహోర అల్పాహారం ప్యాకెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్



భాగం నీరజాదేవి, ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రమేష్, డాక్టర్ నవ్య కాంత్, పలువురు వైద్య సిబ్బందితోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగు సత్యంబాబు, భాగం ప్రభాకర్ చౌదరి, బొల్లం రామారావు,జంగం నరసింహారావు, ఉబ్బన రాంబాబు, బొల్లం ఉపేందర్,నోటి కృష్ణారెడ్డి, యాస శ్రీకాంత్, బానోతు లాల్ సింగ్, ఎస్ కే యాకూబ్ అలీ, యూసుఫ్, పొన్నూరు వెంకటేశ్వరరావు,కుంచాల గురవయ్య, ఖమ్మం పాటి పుల్లారావు, వెంగళ వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, ఎస్ కే జానీ మియా, కుసునూరు బాల, ఎస్కే మైబు, తండు రాములు, బైర్ల కాంతారావు , దామాలరాజు,ఉబ్బనబాబురావు, పసుపులేటి శ్రీనివాసరావు,పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన కత్తి కృష్ణారెడ్డి ప్రమీల దంపతులు

**కల్లూరు మే 01 (జనంసాక్షి)..**





కల్లూరు మండల పరిధిలోని బత్తులపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్తి కృష్ణారెడ్డి ప్రమీల దంపతుల 29వ వివాహ వార్షికోత్సవం వేడుకలు గురువారం ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కత్తి కృష్ణారెడ్డి ప్రమీల ఆదర్శ దంపతులకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలువురు మిత్రబృందం మాదిరాజు అన్నం రాజు, బొల్లం రామారావు, మూకర విజయ రావు, దేవరపల్లి వెంకటేశ్వరరావు, బొల్లం శంకర్ ,జంగా పిచ్చి రెడ్డి, కొర్ర నరసింహ, ఆర్టీసీ విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు తదితరులు వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భగవంతుని ఆశీస్సులతో సంపూర్ణ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. ఇదే తరుణంలో కత్తి కృష్ణారెడ్డి ప్రమీల దంపతులు కల్లూరు లోని నూతన బస్టాండ్ ప్రాంగణంలో ప్రయాణికులకు, ఆర్టీసీ సిబ్బందికి సుమారు 300 మజ్జిగ ప్యాకెట్లను వితరణగా అందించగా ఆర్టీసీ సిబ్బంది పంపిణీ చేశారు.మండుతున్న ఎండలలో ప్రయాణికుల కు, ఆర్టీసీ సిబ్బందికి వడదెబ్బ నుండి ఉపశమనం కల్పించాలి అనే సంకల్పంతో తమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా మజ్జిగ ప్యాకెట్లను వితరణగా అందించినట్లు కత్తి కృష్ణారెడ్డి ప్రమీల దంపతులు తెలిపారు. దీంతో టీం సత్తుపల్లి తరపున, ప్రయాణికుల తరుపున కృష్ణారెడ్డి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

# మతం పేరుతో చిచ్చు పెడుతున్న బీజేపీ..

**○ ప్రభుత్వ రంగాలను తాకట్టు పెట్టిన మోడీ**

**- పోతినేని సుదర్శన్**

**○ సీఐటీయూ ఆధ్వర్యంలో 250 టూ వీలర్ ర్యాలీ**





**ఖమ్మం, (జనంసాక్షి):**
భారత దేశాన్ని పూర్తి స్థాయిలో కార్పొరేట్ సంస్థలకు అమ్మకానికి మోడీ ప్రభుత్వం పూనుకుంది అని, మరోవైపు దేశంలో మతాలు మధ్య చిచ్చు పెట్టి రాజకీయంగా వాడుకోనే పనిలో వుంది అని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ తీవ్రంగా బీజేపీ ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. మేడే సందర్భంగా ఖమ్మం బైపాస్ రోడ్ కూరగాయల మార్కెట్ సీఐటీయూ హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో 250 టూ వీలర్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి పోతినేని సుదర్శన్ ప్రసంగించారు. RSS సిద్ధాంతము ప్రకారము మతాలు మధ్య రాజకీయ చిచ్చు పెట్టి దేశంలో అశాంతి వుండే విధంగా ఆర్ఎస్ఎస్ ప్రయత్నం చేస్తుంది అని ఆరోపించారు. బీజేపీ , ఆర్ఎస్ఎస్ ఈ రెండు కవలు పిల్లలు అని, ఆర్ఎస్ఎస్ ఆదేశాలు మేరకు మైనార్టీలపై దాడులు చేస్తున్నారు అని ఆరోపించారు. బిజెపి దేశంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాదం విపరీతంగా పెరిగింది అని ఆందోళన వ్యక్తం చేశారు. మనిషి ఏమి తినాలో, ఏ బట్టలు వేసుకోవాలో బిజెపి నేతలు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది అన్నారు. హిందువులు పేరుతో మత రాజకీయాలు చేస్తూ హిందువులపై అదనపు ఆర్థిక భారాలు మోపడం ఏమిటి అని ప్రశ్నించారు. ప్రతి ఎన్నికల సమయంలో భావోద్వేగాలను రెచ్చగొట్టే పనిలో బిజెపి నేతలు వున్నారు అని విమర్శించారు. ఒక పక్క నూతన ఆర్థిక విధానాలతో దేశంలో సంక్షోభం ఏర్పడింది అని, మరోవైపు ప్రజలు ఉద్యమాల్లోకి రాకుండా మతాన్ని ముందుకు తెచ్చి దేశ ప్రజలతో బిజెపి నేతలు ఆటలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. రాబోయే కాలంలో బీజేపీ కి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను మరింతగా తీసుకుని వెళ్ళాలని కోరారు. కార్మిక సంఘాలను అణిచివేతకు మోడీ ప్రభుత్వం ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది అని ఆందోళన వ్యక్తం చేశారు. మేడే ఉత్సవాలు కూడా ఇండియాలో అవసరం లేదు అని మోడీ గతంలో చేసిన ప్రకటన ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మే 20న మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అఖిల పక్షం ఆధ్వర్యంలో జరిగే దేశవ్యాప్తంగా జరిగే సమ్మె ను జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాయకులు కళ్యాణం వెంకటేశ్వరరావు, టి విష్ణు, సీఐటీయూ జిల్లా నాయకులు వై విక్రమ్, బోడపట్ల సుదర్శన్, సైదులు, సీతయ్య, జె వెంకన్న బాబు, బిరప్ప , సత్యనారాయణ, శ్రీనివాసరావు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



## ఎర్రవరం లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ నిర్మాణానికి దేవభక్తుని విరాళం

**రూ. లక్ష అందించిన కిషోర్ బాబు కుటుంబ సభ్యులు**

**ఖమ్మం, (జనంసాక్షి) :**
సూర్యపేట జిల్లాలోని ఎర్రవరంలో వెలసిన బాల ఉగ్ర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ నిర్మాణానికి బీఆర్ఎస్ ఖమ్మం నగర యువజన విభాగం అధ్యక్షుడు, సుడా మాజీ డైరెక్టర్ దేవభక్తుని కిషోర్ బాబు విరాళం అందించారు. ఆలయ నిర్మాణం కోసం రూ. లక్షను కిషోర్ బాబు తన భార్య భార్య దేవభక్తుని విజయతో కలిసి ఆలయ కమిటీ సభ్యులు పోలే బోయిన అబ్బురాములు, సుల్తాని వెంకటేశ్వర్లు, సుల్తాని వీరబాబులకు గురువారం అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ కిషోర్ బాబు దంపతులను పట్టు వస్త్రాలతో సత్కరించి, దేవుని తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పెర్ల సృజన పాల్గొన్నారు.



## కుల గణన జనగణనను స్వాగతిస్తున్నాం

**చంద్రుగొండ ,మే 1 (జనంసాక్షి):**
ప్రధానమంత్రి మోడీ కుల గణన జనగణన చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని చంద్రుగొండ భారతీయ జనతా పార్టీ మండల కమిటీ స్వాగతిస్తూ నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. గురువారం చంద్రగొండ భాజపా మండల అధ్యక్షుడు నల్లమోతు రఘుపతిరావు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న సాహసోపేతమైన చారిత్రకమైన నిర్ణయాన్ని ప్రతి ఒక్కరు స్వాగతించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం శాస్త్రీయంగా కులగనన చేయటం ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న అన్ని సామాజిక వర్గాలకు ఆర్థికపరమైన న్యాయం లభిస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేపట్టిన దానిలో పారదర్శకత లోపించిందని కొన్ని కులాల జనాభాను తక్కువ చేసి చూపించారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి జతంగి కృష్ణ, మాజీ మండల అధ్యక్షుడు భోగి కృష్ణ ,సీనియర్ నాయకులు యువకులు, భూక్యరాంపందు, రసపుత్ర వందనం ,చేవూరి విజయభాస్కర్ ,ఇస్లావత్ రవి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నల్ల నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవాలి

**సిపిఐ జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల తాతాజీ**



**చర్ల జనంసాక్షి**
మేడే సందర్భంగా ఈరోజు చర్ల మండలంలోని సిపిఐ గ్రామ శాఖలలోకార్మిక అడ్డాలలో చర్ల మండల కేంద్రంలో సిపిఐ ఏఐటీయూసీ. అనుబంధ ప్రజా సంఘాలు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్. హమాలీ వర్కర్స్ యూనియన్. పెయింటింగ్ వర్కర్స్ యూనియన్..సిపిఐ. AITUC. ఆధ్వర్యంలో. చర్లలో. DJ. సౌండ్స్ సిస్టం. ఆనంద నృత్యాలు. భారీ ప్రదర్శన నిర్వహిస్తూ. మొదటగా. సిపిఐ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసినటువంటి అరుణ పతాకాన్ని సిపిఐ జిల్లా సమితి సభ్యులు అడ్డగిర్ల తాతాజీ ఎగరవేశారు. అనంతరం. ఏఐటియుసి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి గుంజి మాల్యాద్రి ఏఐటియుసి . పథకాన్ని ఎగరవేశారు. అనంతరం. చర్ల బస్టాండ్ వద్ద. ఏర్పాటు చేసినటువంటి అరుణ పతాకాన్ని సిపిఐ మండల కార్యదర్శి నూక పోతయ్య ఎగుర వేశారు. అనంతరం అంబేద్కర్ సెంటర్లోని. ఏఐటియుసి. అరుణ పతాకాన్ని పింగళి రాము. ఎగరవేశారు. అనంతరం సూపర్ బజార్ సెంటర్లో ఏర్పాటు చేసినటువంటి ఏఐటీయూసీ అరుణ పతాకాన్ని. సాయిల తిరుపతిరావు ఎగరవేశారు.. అనంతరం. మెయిన్ సెంటర్లో. గల హమాలి వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద ఏఐటియు సి పథకాన్ని. రవి ఏక య్య ఎగరవేశారు. అలాగే తిప్పాపురం లో ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని నూప మో తిర్ ఎగరవేశారు. పెద్ద మిసలేరు ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని. పాలవంచ రామారావు ఎగరవేశారు. నాయక కొత్తూరు బెస్ట్ కొత్తూరులో. పాలెం సత్యనారాయణ. మునిగెల రామారావు ఎగరవేశారు. తేగడలో. ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని. కోడి రెక్కల రాజారావు ఎగరవేశారు. తేగడలోని ఏఐటియు సి పతాకాన్ని. వాసం నాగేశ్వరావు ఎగరవేశారు. కుదునూరులో ఏర్పాటు చేసిన రుణ పథకాన్ని కోటి ముత్యాలరావు చల్లా లక్ష్మీనారాయణలు ఎగరవేశారు. కలివేరులు ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని. నాని పెల్లి భద్రం మల్లం నాగేశ్వ రావు ఎగరవేశారు. ఏఐ టీయు సీ అరుణ పథకాన్ని. ఉప్పులూరు రాంబాబు ఎగరవేశారు ఈ. యొక్క మేడే ఉత్సవాల ప్రదర్శన. భారీ ఎత్తున. చర్ల నలుమూల. నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో. సిపిఐ నాయకులు. జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల మండల కార్యదర్శి నూప పోతయ్య.నూప తిరుపతిరావు పాలవంచ రామారావు పాలెం సత్యనారాయణ మునిగల రామారావు కోడి రెక్కల రాజారావు మల్లన్న నాగేశ్వరరావు నాని పెల్లి భద్రం కట్టం నాగేశ్వరరావు ఉప్పులూరి వెంకట నరసమ్మ ఉప్పులూరి నాగరాజు సిరిగిరి దుర్గారావు కోటి ముచ్చర్రావు చల్లా లక్ష్మీనారాయణ గుంజి మాల్యాద్రి సాయిల్ తిరుపతిరావు సంబూరి నాగేశ్వరరావు అనిల్ రాజేష్ వెంకట్రావు సత్యనారాయణ ఆదినారాయణ రవి ఏకయ్య రాము నరసింహారావు రమణయ్య మహేష్ తేజ.. బిల్డింగ్ వర్కర్స్. హమాలి వర్కర్స్. పెయింటింగ్ వర్కర్స్. యూనియన్ల నాయకత్వం. సిపిఐ నాయకత్వం. తదితరులు పాల్గొనడం జరిగింది.



## పది ఫలితాల్లో విద్యాభారతి విద్యార్థుల ప్రతిభ



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని విద్యాభారతి హైస్కూల్ విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ఫలితాలను సాధించినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ నంద్యాల నరేందర్ రెడ్డి తెలిపారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 600 మార్కులకు గాను వంశిక శ్రీహరిణి 580 మార్కులు, మణి కర్ణిక 568 మార్కులను సాధించినట్లు తెలిపారు. 500 మార్కులకు పైగా ఏడుగురు విద్యార్థులు సాధించారని చెప్పారు. విద్యార్థులను అభినందించిన వారిలో ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులున్నారు.












సూర్యాపేట ఘనంగా మే డే వేడుకలు

# మే డే స్ఫూర్తి కొనసాగిద్దాం

- బిజెపి మత రాజకీయాల్ని తిప్పి కొడదాం
- సిపిఎం జిల్లా కార్యదర్శిఎం.డి. జాహంగీర్

**భువనగిరి టౌన్, మే 1 (జనంసాక్షి)**



ప్రపంచ కార్మిక దినోత్సవం 139 మే డే సందర్భంగా భువనగిరి జిల్లా సిపిఎం కార్యాలయంలో పార్టీ పతాకాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ ప్రపంచ శ్రామిక జనావళిని ఒక్కతాటిపై నడిపిన చరిత్ర మేడే దని, దోపిడి శక్తులను తుదముట్టించి 8 గంటల పనిదినాన్ని సాధించి కార్మికుల జీవితాల్లో వెలుగు నింపిన ఎర్రజెండా అమరుల త్యాగాల చరిత్రను నేడు బిజెపి చెరిపివేయాలని చూస్తున్నది. మళ్లీ 12 గంటలు పని దినాన్ని తీసుకురావాలని కుట్ర జరుగుతున్నదఅన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మాయ కృష్ణ, గడ్డం వెంకటేష్, మరియు ఈర్లపల్లి ముత్యాలు, లావుడియా రాజు, గందమల్ల మాతయ్య,బోడ భాగ్య, లలిత,ఎం.డి.సలీం, ఆఫీస్ కార్యదర్శి వల్లందాస్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు అండగా ఎర్రజెండా

**కోదాడ,జనంసాక్షి**



కార్మికులు అండగా ఎర్రజెండా ఉంటుందని సిపిఐ పార్టీ సూర్యాపేట జిల్లా కార్యవర్గ సభ్యులు,అనంతగిరి మండల కార్యదర్శి కృష్ణారెడ్డి అన్నారు.స్థానిక అనంతగిరి మండలంలో మేడే సందర్భంగా వివిధ గ్రామాలలో సిపిఐ ఎర్ర జెండా ఆవిష్కరణలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే పోరాటాల ద్వారానే పరిష్కారం అవుతాయని వారన్నారు.కేంద్రంలో రాష్ట్రంలోనూ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని అన్నారు.కేంద్రంలో బిజెపి అధికారంలో ఉండి పేద ప్రజల పైన అనేక భారాలు మోపుతూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.మేడే సందర్భంగా వివిధ గ్రామాలలో కార్మికులు పండగ దినముగా పాటిస్తూ శాంతినగర్ నుండి అనంతగిరి మండల కేంద్రంలో ఊరేగింపుగా ర్యాలీలు నిర్వహించారు. రాబోయే రోజుల్లో బిజెపి విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు కార్మికులు కదిలి రావాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్మిక సంఘాల నాయకులు,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని న్యూ బస్టాండ్ లైట్ మోటార్ వెహికల్స్ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన మే డే వేడుకలకు సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై సంఘ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు.లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్స్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.డ్రైవర్లందరు ఐక్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.



మర్రిగూడ మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు



పి.ఏ.పల్లి మండల కేంద్రంలో కమ్యూనిటీ హాల్ నందు బొల్లిగొర్ల శ్రీనయ్య - రాధిక దంపతుల కుమార్తె కుమారుడి నూతన పట్టు వస్త్ర అలంకరణ మహోత్సవానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు,మాజీ జెడ్పీఫ్లోర్ నాయకులు అలుగుబెల్లి శోభారాణి - ఎ.వి.రెడ్డి హాజరై అక్షింతలు వేసి చిన్నారులను ఆశీర్వదించారు.వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

జనంసాక్షి @ పి.ఏ.పల్లి




# కార్మిక హక్కుల దీక్షా దినం మే డే

## మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు

**చౌటుప్పల్ మే 1 (జనం సాక్షి)**

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం, సీఐటీయూ చౌటుప్పల కమిటీల ఆధ్వర్యంలో గురువారం మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో జెండాలను ఎగురవేస్తూ మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ చెరుపెల్లి సీతారాములు విచ్చేసి భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మల్లెబోయిన సుగుణమ్మ కార్మికురాలు మరణించడంతో వారి కుటుంబానికి సీతారాములు గారి చేతుల మీదుగా 10.000 రూపాయలు ఇవ్వడం జరిగింది .ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికుల దీక్ష దినం మే డే అని అన్నారు.అమరుల స్ఫూర్తితో ఐక్య పోరాటాలను ఉధృతం చేస్తాం. అనంతరం సిఐటియు రాష్ట్ర నాయకులు ఎండి పాషా అధ్యక్షతన పార్టీ ఆఫీసులో సభ నిర్వహించుకోవడం జరిగింది. ఈ సభకు రైతు సంఘం రాష్ట్ర నాయకులు బూరుగు కృష్ణారెడ్డి గంగాదేవి సైదులు, గోశిక కరుణాకర్,ఆదిమూలం నందీశ్వర్,బత్తుల దాసు,మాంద్ర శ్రీను, భవన కార్మిక సంఘం అధ్యక్షులు గుణముని రాములు. ప్రధాన కార్యదర్శి కలకుంట్ల శివ,నాయకులు నెల కంటి నరసింహ, బండారు నరసింహ, దండ అరుణ్ కుమార్,గోపగోని లక్ష్మణ్,ఎండి ఖయ్యూం, ఉష్కాగుల శ్రీనివాస్, గోశిక స్వామి,సప్పిడి శ్రీనివాసరెడ్డి, ఉష్కాగుల రమేష్,ఎండి రేష్మ, తూర్పునూరు మల్లేశం,కందగట్ల ఆనంద్,చికూరి ఈదయ్య, జాజుల బిక్షపతి,గజ్జల రాజు, గుణముని స్వామి,గంగమ్మ,బావ డ్లపల్లి స్వామి,సిహెచ్ పాండు, దాడి సురేందర్ రెడ్డి,బొడ్డు రాజు తదితరులు పాల్గొనడం జరిగింది.



## రెండున్నర లక్షల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**సంస్థాన్ నారాయణపురం మే 1 (జనంసాక్షి)**
అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నిమ్మనగోటి శ్రీను అనే వ్యక్తికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సిఫారసులతో ఎల్ఓసి మంజూరు చేశారు. రెండున్నర లక్షల రూపాయల ఎల్ఓసి ప్రొసీడింగ్ కాపీని బాధిత కుటుంబ సభ్యులకు సోమవారం ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ... అనారోగ్యంతో నా కుమారుడు నిమ్స్ హాస్పిటల్ లో ఆర్థిక ఇబ్బందులతో చికిత్స అందించలేని దశలో ఉన్నామని ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే పెద్దమనసుతో స్పందించి వెంటనే ఎల్ఓసి మంజూరుకు సిఫారసు చేశారని అన్నారు. తన కుమారుని చికిత్సకు ఎల్ఓసిని మంజూరు చేయించి ప్రాణాన్ని కాపాడిన ఎమ్మెల్సీకి బాధితుని తల్లి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎల్ఓసి ఇప్పించి ఆదుకున్న ఎమ్మెల్సీ కి రుణపడి ఉంటామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కురిమిద్ద శ్రీనివాస్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సహాయ కార్యదర్శి చిలువేరు అంజయ్య, జిల్లా సమితి సభ్యులు కలకొండ సంజీవ, పల్లె మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినియోగదారుల ఆత్మీయ సన్మానం..

**నాణ్యమైన పెట్రోల్ డీజిల్ అందించడమే లక్ష్యం.. పాలవరపు సంతోష్**



**తుంగతుర్తి, మే 1(జనంసాక్షి):** వినియోగదారుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నాణ్యమైన పెట్రోల్, డీజిల్ అందించేందుకు తాము ఎల్లవేళలా కృషి చేస్తామని సంతోష్ సర్వీస్ స్టేషన్ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ యజమాని పాలవరపు సంతోష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఇండియన్ బంక్ లో తన తండ్రి స్వాతంత్ర సమరయోధులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత, గాంధేయవాది పాలవరపు లక్ష్మీనర్సయ్య జయంతిని పురస్కరించుకొని బంక్ ఏర్పాటు చేసి 40 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఏర్పాటుచేసిన వినియోగదారుల ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం తన తండ్రి ఎంతో కృషి చేశాడని, ఆయన జీవితాంతం పేద ప్రజల శ్రేయస్సు కోసం పనిచేశారని, ఆయన అడుగుజాడల్లో పనిచేస్తూ నీతి నిజాయితీతో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసి వినియోగదారుల మన్నలనను పొందడం తాను అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. తన బంకులో ఎలాంటి అవకతవకలకు ఆస్కారవివ్వకుండా గత 40 సంవత్సరాలు కాలంలో ఏఒక్క పొరపాటు చేయకుండా వినియోగదారులందరికీ నాణ్యమైన పెట్రోల్, డీజిల్ అందిస్తున్నానని దీనికి తన తండ్రి స్ఫూర్తే కారణమని అన్నారు. అనంతరం బంక్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వినియోగదారులందరిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. అంతకుముందు ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కాంట్రాక్టర్ సంకినేని కృష్ణారావు, తాటికొండ సీతయ్య, కాసం మల్లయ్య, గుండగాని రాములు గౌడ్, మల్లెపాక సాయిబాబా, బుర్ర శ్రీనివాస్, ఎర్ర హరికృష్ణ, గుజ్జ భాస్కర్, కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, అంబటి రమేష్, ఈగ లక్ష్మయ్య, గోపారపు సత్యనారాయణ, బండారు దయాకర్, వివిధ కార్మిక సంఘాల నాయకులు, ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు, వినియోగదారులు పాల్గొన్నారు.

# కార్మికుల సమష్టి పోరాట ఫలితమే మే డే

- ◆కార్మికుల ఐక్యత కోసం బైక్ పై బైక్ ర్యాలీ నిర్వహించిన ఎమ్మెల్యే
- ◆ఎన్ని సమస్యలు ఎదురైనా మొదటి ప్రాధాన్యత పార్టీ కార్యకర్తలకే....!!
- ◆పార్టీ కార్యకర్తల కష్ట కాలంలో అండగా ఉంటా..!!!
- ◆ దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**దేవరకొండ, మే 1(జనంసాక్షి)**
ప్రపంచ కార్మిక మే డే దినాన్ని పురస్కరించుకొని గురువారం దేవరకొండ పట్టణ కేంద్రంలో ఐఎన్టీయూసీ 327 అధ్వర్యంలో నిర్వహించిన మే డే వేడుకల్లో దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ పాల్గొని ఐఎన్టీయూసీ జెండా ఆవిష్కరించి,కార్మిక సోదరులందరికీ మే డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వ ప్రగతి ఫలాలు అన్ని వర్గాలకు చేరుతున్న వేళ,కార్మికుల జీవితాల్లో సరికొత్త వెలుగులు విరజిల్లాలని ఆకాంక్షించారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐఎన్టీయూసీ ముందు వరుసలో ఉంటుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కార్మికుల హక్కుల దినంగా జరుపుకుంటున్న కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. 19వ శతాబ్దంలో కార్మికుల హక్కుల కోసమే పోరాడిన ఈ రోజు వారి జ్ఞాపకంగా జరుపుకుంటున్నామని అన్నారు. మే డే కార్మికుల హక్కులను గుర్తిస్తూ ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్,శిరందాస్ కృష్ణయ్య,మండల పార్టీ అధ్యక్షులు లోకాసాని కృష్ణయ్య,మాజీ ఎంపీపీలు గోవింద్ యాదవ్, బిక్కు నాయక్, సీనియర్ నాయకులు తిపార్థి రుక్మా రెడ్డి,పాప నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,ఐఎన్టీయూసీ327 సంఘం డివిజన్ కార్యదర్శి నిరంజన్ అలీ, డివిజన్ అధ్యక్షులు రవి కుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ రాంబాబు,మాజీ పట్టణ కౌన్సిలర్ మురళీ కృష్ణ, ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.



## దేవరకొండలో ప్రైవేటు ఆసుపత్రులను తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో డాక్టర్ పుట్ల శ్రీనివాస్

**దేవరకొండ, మే 01(జనంసాక్షి)**
దేవరకొండ పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రులను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తన బృందంతో కలిసి తనిఖీ చేశారు. జిల్లా రిజిస్ట్రేషన్ ఆక్ట్ ప్రకారం బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్, ఇతర పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు(అల్లోపతి, ఆయుష్, యూనాని, సిద్ధ) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ ఆక్ట్ 2010 ప్రకారం నిబంధనలకు లోబడి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లు తప్పనిసరిగా తెలుగు, ఇంగ్లీస్ భాషల్లో ధరల పట్టిక బోర్డులను ప్రదర్శించాలని ఆదేశించారు. అంతేకాకుండా డాక్టర్ల వివరాలు, సిబ్బంది వివరాలు ప్రదర్శించాలన్నారు.. నిబంధనల ప్రకారం లేని ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కార్మిక విజయానికి సంకేతం మేడే

**చౌటుప్పల్ మే 1(జనంసాక్షి)**
కార్మికలోకం సాగించిన ఐక్య పోరాటాలతో దక్కిన ఫలితానికి మేడే ప్రతి రూపమని తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ (టీవీఈయూ) హెచ్-82 సంఘం డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని లింగస్వామిగౌడ్ అన్నారు. చౌటుప్పల్ విద్యుత్ శాఖ సబ్ డివిజన్ వద్ద ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆ సంఘం ఆధ్వర్యంలో జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించి పోరాడి సాధించిన రోజే మే డే అని తెలిపారు. హక్కుల పునరుద్ధరణ కోసం మేడే స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు నోముల జైపాల్ రెడ్డి, చింతకింది సురేశ్, బోదుల రామానుజన్, రవి చారి, బర్రె రాజశేఖర్, పులిగిల్ల రవి పాల్గొన్నారు.





## మేడే పోరాట స్ఫూర్తితో కార్మికులు ఉద్యమించాలి

**సిపిఎం-సీఐటీయు ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు**

**రామన్నపేట, మే 1 (జనంసాక్షి):**
చికాగోలో కార్మికులు చిందిన రక్తం త్యాగ ఫలితంగా వచ్చిన మేడే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై సంఘటితంగా ఉద్యమించాలని సిపిఎం సీనియర్ నాయకులు మేక అశోక్ రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య అన్నారు. గురువారం స్థానిక మండల కార్యాలయంలో మేడే ఉత్సవాల సందర్భంగా అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పుచ్చలపల్లి సుందరయ్య జయంతి సందర్భంగా పూలమాల వేసి జోహార్లు అర్పించారు. అనంతరం సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి జండా ఆవిష్కరణలు జరిపారు. పని గంటలు తగ్గించాలని చికాగో నగరంలో పోరాడిన వీరుల బలిదానంతో మేడే ఏర్పడిందని ఇప్పటికీ కార్మికులకు చేసిన పనికి కనీస పనికి కనీస వేతనం దక్కాలని కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని అన్నారు. కనీస వేతనం నెలకు 26వేల రూపాయలు అందించాలని అన్నారు.

**సీఐటీయు ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు**

సీఐటియు ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గ్రామ గ్రామాన సంఘటీత, అసంఘటీత కార్మిక రంగాలు భవన నిర్మాణ కార్మికులు, హమాలి, గ్రామ పంచాయంతి, ట్రాన్స్ పోర్ట్ యూనియన్ సంఘాలు జండా ఆవిష్కరణ జరిపారు. సీఐటీయు మండల కన్వీనర్ గొరిగే సోములు, జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ఈ నెల 20న జరిగే సమ్మెను జయప్రదం చేసి కార్మికులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, బల్గురి అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు కందుల హనుమతు, బోయిని ఆనంద్, నాయకులు గాదె నరేందర్, నాగటి ఉపేందర్, మీర్ ఖాజా అలీ, గన్నెబోయిన విజయ భాస్కర్,నీల అయిలయ్య,పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, ఆముద ఆంజనేయులు, సీఐటీయు జిల్లా నాయకులు బందెల బిక్షం,గ్రామ పంచాయతి కార్మిక సంఘం నాయకులు నకిరేకంటి రాము, గాదె ఎల్లయ్య,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు తరిగొప్పుల వెంకట్ రెడ్డి, రాసాల రమేష్, గొల్లూరి నాగరాజు, హమాలి సంఘం

# సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు



**సంస్థాన్ నారాయణపురం మే 1 (జనంసాక్షి)**
మేడే స్ఫూర్తి తోటి ప్రజా సమస్యలపై పోరాటాలు మరింత ఉధృతం చేయాలని ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాస్ అని అన్నారు గురువారం మేడే దినోత్సవం సందర్భంగా నారాయణపురం మండలంలోని వివిధ గ్రామాలలో సిపిఐ మరియు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జెండాలు ఎగురవేసి మేడే దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. నారాయణపురం మండల కేంద్రంలోని పల్లె లక్ష్మారెడ్డి స్మారక స్తూపం వద్ద సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ రుద్ర రాములు జెండా ఎగరవేయడం జరిగింది అనంతరం పల్లె లక్ష్మారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది.మేడే ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన కే శ్రీనివాస్ మాట్లాడుతూ 18 గంటల పని విధానానికి వ్యతిరేకంగా అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన పోరాట స్ఫూర్తి తోటి నేడు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు నల్ల చట్టాలను రద్దు చేసే వరకు పోరాటాలు సాగించాలని ఆయన పిలుపునిచ్చారు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం విరమించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఎన్నికల ముందు కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి ఒక కోటి ఉద్యోగాలు కల్పిస్తామని వాగ్దానాలు చేయడం జరిగింది కానీ నేడు ఉద్యోగాలు ఊడదీసి నిరుద్యోగు లను యువకులను కార్మికులను బజారున పడేసిందని దేశంలో నిరుద్యోగం పెరిగి యువత చెడు వ్యసనాలకు అలవాటై తమ విలువైన జీవితాలను ఆగం చేసుకుంటున్నారని ఆయన అన్నారు.

ఈ మేడే ఉత్సవాల్లో పాల్గొన్న నాయకులు సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సహాయ కార్యదర్శి చిలువేరు అంజయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు కలకొండ సంజీవ, మండల కార్యవర్గ సభ్యులు సుర్వి నరసింహ, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు దుబ్బాక సంజీవ, రైతు సంఘం నాయకులు పల్లె మల్లారెడ్డి, వీరమల్ల యాదయ్య పందుల యాదగిరి పల్లె గోపాల్ రెడ్డి పల్లె సీతారాం రెడ్డి పల్లె లక్ష్మారెడ్డి కుమార్తె విమలమ్మ ఏఐవైఎఫ్ నాయకులు శనగల నరేష్ గడ్డం యాదగిరి జనగాం శంకరయ్య సింగల్ విండో డైరెక్టర్ ముత్యాల అంజయ్య భీమనపల్లి గాలయ్య నల్లవెల్లి ముత్యాలు మారగోని నాగరాజు కొర్ర శంకర్, తోకల రాంరెడ్డి మన్నే భీమారెడ్డి గుండు నరసింహ మొగుదాల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# పది ఫలితాల్లో లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**51 మందికి 51 మంది ఉత్తీర్ణత..**

**మిర్యాలగూడ, మే 1 (జనంసాక్షి)**
పదో తరగతి పరీక్ష ఫలితాల్లో నల్గొండ జిల్లా మిర్యాలగూడలోని హౌసింగ్ బోర్డ్ లో గల లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ చూపి 100% ఉత్తీర్ణత సాధించినట్లు లిటిల్ ఫ్లవర్ స్కూల్ ప్రిన్సిపాల్ కేకే జయరాజు తెలిపారు. గురువారం ప్రతిభ చూపిన చిన్నారులను ఆయన అభినందిస్తూ మాట్లాడారు. తమ పాఠశాలలో చదువుతున్న 51 మంది పరీక్షలకు హాజరుకాగా 51 మంది ఉత్తీర్ణత సాధించినట్లు అందులో 20 మందికి 500 కు పైగా మార్కులను సాధించినట్లు తెలిపారు. చదువుతో పాటు తమ పాఠశాలలో సామాజికపరమైన విషయాల్లో శిక్షణ ఇస్తూ అన్ని రంగాల్లో చిన్నారులను తీర్చిదిద్దుతూ తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి ఉత్తమ భవిష్యత్తుకు బాటలు వేస్తూ ఉన్నా మన్నారు. తమ పాఠశాలలో చదువుతున్న బి.సిరి 552/600 మార్కులతో, సిహెచ్. గ్రీష్మంత్ 551/600 మార్కులు సాధించినట్లు తెలిపారు. ప్రతిభ చూపిన చిన్నారులను పాఠశాల ఉపాధ్యాయులు సుజయ్ కుమార్,యారగాని ప్రసాద్, కలీం, రమేష్ తదితరులు అభినందించారు.

# ఘనంగా మే డే వేడుకలు



**చౌటుప్పల్ మే 1(జనంసాక్షి)**
చౌటుప్పల్ మండల కేంద్రంలో సిపిఐ, ఏఐటియుసి ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు.సిపిఐ పార్టీ కార్యాలయం ముందు జెండాను సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా దేశంలోని చికాగో నగరంలో 1886 సంవత్సరం మే 1వ తేదీన రోజుకు 8 గంటల పని దినాన్ని డిమాండ్ చేస్తూ కార్మికులు లక్షలాదిమంది నిరసన ప్రదర్శన నిర్వహించగా పోలీసులు జరిపిన కాల్పుల్లో కొంతమంది చనిపోగా వారి రక్తంతో తడిసిన జెండానే ఎర్రజెండాగా ఎగురవేయడం జరిగిందన్నారు ఆ మేడే స్ఫూర్తితో కార్మికుల పోరాటం మరింత పదునెక్కించి ఎనిమిది గంటల పని దినాలను సాధించుకుందన్నారు. ఆటో ట్రాలీ యూనియన్ ఆధ్వర్యంలో వలిగొండ రోడ్డులో ఏర్పాటుచేసిన ఏఐటీయూసీ జెండాను ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి శంకర్ ఎగురవేశారు. వ్యవసాయ మార్కెట్ యార్డు ముందు సివిల్ సప్లై హమాలి వర్కర్స్ యూనియన్ జెండాను పాపగల శంకరయ్య ఎగురవేశారు.ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి శంకర్ మాట్లాడుతూ హమాలి, ఆటో, ట్రాన్స్పోర్ట్ ,కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని తేవాలని, లేబర్ కోడ్లను, రద్దుచేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని, ఆటో డ్రైవర్లకు 60 సంవత్సరాలు దాటిన వారికి 5000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యూటీ ,బోనస్, పెన్షన్, చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ సహాయ కార్యదర్శి ఉడుత రామలింగం, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు టంగుటూరి రాములు, ఎస్ ఏ రెహమాన్, బద్దుల సుధాకర్, దాసరి అంజయ్య, నీళ్ల బిక్షపతి, రండి నరసింహ, కొండూరు వెంకటేష్, బోయ మంకులు, ట్రాలీ ఆటో యూనియన్ నాయకులు, ముప్పిడి నరసింహ, బెడద రమేష్ ,పాప గళ్ళ మల్లేష్ ,గంగాదేవి రమేష్, బందెల స్వామి, పబ్బురాజు, శ్యామల రవి కుమార్, నల్ల పరమేష్, గుండెబోయిన భాస్కర్ బండి రమేష్, ఎస్ కే సలీం, నరేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు. ఆటో ట్రాలీ యూనియన్ ఆధ్వర్యంలో బస్టాండ్ నుండి వలిగొండ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది.

## మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం

**విరాళాలు సేకరించి ఆర్థికంగా ఆదుకున్న గ్రామస్థులు**



**రామన్నపేట, మే 01 (జనంసాక్షి):**
మండలంలోని కొత్తగూడెం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన జవ్వాజి వెంకట లక్ష్మమ్మ బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారన్న విషయం గ్రామ నాయకులు శంబాల వెంకటేశం, చిల్లర కైలాసం, ఇతర సభ్యులు ద్వారా స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి, పెద్ద మనసుతో ఆ కుటుంబానికి నేను అండగా ఉంటానని తక్షణమే రూ.10000/- రూపాయల ఆర్థిక సహాయం శంభాల వెంకటేశం ద్వారా అందించారు. ఇక మీదట ఆ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే కు వెంకట లక్ష్మమ్మ కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు, కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా గ్రామానికి చెందిన యువకులు వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని గ్రామంలో విరాళాలు సేకరించి రూ.22500/- రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

## ఓరుగంటి ప్రద్యుమ్నకు స్టేట్ పదో ర్యాంక్

**మేళ్లచెరువు( జనంసాక్షి )**



మేళ్లచెరువు కు చెందిన ఓరుగంటి ప్రద్యుమ్నకు పదవ తరగతిలో స్టేట్ పదవ ర్యాంక్ దక్కింది.బుధవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో 600 మార్కులకు గానూ 584 మార్కులను ప్రద్యుమ్న సాధించాడు.తెలుగులో 96,హిందీలో 99,ఇంగ్లీష్ లో 97,గణితం 99,సైన్స్ 96,సోషల్ లో 97 మార్కులు సాధించి సత్తా చాటాడు.కోదాడ లో శ్రీ చైతన్య టాలెంట్ రెసిడెన్షియల్ స్కూల్ లో 8,9,10 తరగతుల ను చదివిన ప్రద్యుమ్న,5 వ తరగతి వరకూ తన స్వగ్రామం మేళ్లచెరువు లోని శాంతి స్కూల్ లోనూ,6,7 తరగతులను చలకుర్తి నవోదయ స్కూల్ లోనూ విద్యను అభ్యసించాడు.ఓసి కేటగిరీ లో నాడు నవోదయలో సీటు సాధించి ప్రతిభను చాటుకున్నాడు. ప్రద్యుమ్న తండ్రి నరసింహారావు మేళ్లచెరువు లోని శాంతి స్కూల్ ప్రిన్సిపాల్ గా,తల్లి వాసవి మేళ్లచెరువు లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్నారు.ఐఐటి సాధించడమే తన లక్ష్యమని ప్రద్యుమ్న చెప్పాడు.



మర్రిగూడ మండల కేంద్రంలో
సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు



## గోవులను తరలిస్తున్న వాహనం పట్టివేత




**చౌటుప్పల్, మే 1(జనం సాక్షి):**
గోవులను అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నట్లు సీఐ మన్మథకుమార్ తెలిపారు.పంతంగి టోల్గేట్ వద్ద పెట్రోల్ మొబైల్ వారు వాహనాలను తనిఖీ చేస్తుండగా గురువారం అక్రమంగా గోవులను తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నారు. టాటా వాహనంలో ఆంధ్రప్రదేశ్‌లోని జగంపేట నుండి హైదరాబాద్‌కు 14 గోవులను తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నారు. ఈమేరకు ఆంధ్రప్రదేశ్‌లోని తునికి చెందిన వాహన డ్రైవర్ యలమంచల అప్పల్ రాజు, నామవరకు చెందిన యజమాని అవాల నూకరాజులపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు



**సంస్థాన్ నారాయణపురం. మే 1 (జనంసాక్షి)**
మేడే స్ఫూర్తి తో గురువారం మేడే దినోత్సవం సందర్భంగా నారాయణపురం మండలంలోని కొత్తగూడెం గ్రామంలో సిపిఎం జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా సిపిఎం గ్రామ కార్యదర్శి ఉడత గాలయ్య, మాట్లాడుతూ 18 గంటల పని విధానానికి వ్యతిరేకంగా అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన పోరాట స్ఫూర్తి తోటి నేడు కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు నల్ల చట్టాలను రద్దు చేసే వరకు పోరాటాలు సాగించాలని, పిలుపునిచ్చారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం విరమించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎన్నికల ముందు కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి ఒక కోటి ఉద్యోగాలు కల్పిస్తామని వాగ్దానాలు చేయడం జరిగింది . కానీ నేడు ఉద్యోగాలు ఊడదీసి నిరుద్యోగులను యువకులను కార్మికులను బజారున పడేసిందని దేశంలో నిరుద్యోగం పెరిగి యువత చెడు వ్యసనాలకు అలవాటై తమ విలువైన జీవితాలను ఆగం చేసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, తండ బుచ్చయ్య, మాజీ సర్పంచ్ చెరుకుపల్లి నరసింహ, కొమ్ము మల్లేష్, దోనూరి లక్ష్మారెడ్డి, రాచకొండ కృష్ణ, రొమ్ముల గాలయ్య, గణం సత్తయ్య,సిరిపంగి అంజయ్య, నోముల అంజిరెడ్డి, కోడూరు మల్లయ్య, నీళ్ల అంజయ్య, గుర్రం ఇద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మేడే ఉత్సవాలు

**కనగల్లు, మే 1 (జనంసాక్షి)**
ప్రపంచ కార్మికుల దినోత్సవం పురస్కరించుకొని గురువారం హమాలీలు, భవన నిర్మాణ కార్మికులు, వివిధ సంకటిత రంగాలలో పనిచేస్తున్న కార్మికులు ఐక్యంగా నిలబడి మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు. సిఐటియు మండల కార్యదర్శి కానుగు లింగస్వామి మాట్లాడుతూ 139 సంవత్సరాల క్రితం చికాగో నగరంలో అప్పటి ప్రభుత్వాలు కార్మికులపై నిరంకుశంగా హక్కుల కోసం పోరాడితే వారిపై కాల్పులు జరిపి ఎందరో కార్మికుల చావులకు కారణమైన సందర్భంలో కార్మికుడు రక్తపు మడుగులు తమ చొక్కాలు తడిపి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని నినాదించాడు. దీనికి స్ఫూర్తిగానే ప్రతి సంవత్సరం మే 1న కార్మికులు మేడే ఉత్సవాలు జరుపుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఏ రంగంలో పనిచేసిన కార్మికుడైన ఐక్యతతో ఉన్నప్పుడే తమ హక్కులు సాధించుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. సిపిఐ, సిపిఎం, ఏఐటీయూసీ, టిఎన్టియుసి, యూనియన్లు మే డే సందర్భంగా తమ కార్యాలయ వద్ద జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి, నెలగంధ రాసి లింగయ్య, ముద్దం లింగయ్య, మల్లెపల్లి వెంకటయ్య, సుల్తానా, దీనారాణి, రాములు, కాసిం, లింగయ్య, కొప్పుల కృష్ణయ్య, మంజుల, శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ చేతుల మీదుగా సైకిళ్లు అందుకున్న రామన్నపేట విద్యార్థులు

**రామన్నపేట, మే1 (జనంసాక్షి):**
2024-25 సం, ఇంటర్మీడియట్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రథమ సంవత్సరం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ యం. హనుమంతరావు చేతుల మీదుగా గురువారం సైకిల్ బహుమతులు ఇవ్వడం జరిగింది. మొత్తం ఐదుగురు విద్యార్థులు బహుమతి పొందగా అందులో ముగ్గురు విద్యార్థులు రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందినవారు కావడం విశేషం. వారిలో ధీరజ్ కుమార్(ఎంపీసీ) శ్రేష్ట (సీఈసీ) ,నందిని (ఎం ఎల్ టి) అత్యధిక మార్కులు పొందిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ హనుమంతరావు అభినందిస్తూ విద్యార్థులు బాగా చదువుకుని భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలని సూచించారు. అలాగే కళాశాల ప్రధానాచార్యులను మరియు కళాశాల అధ్యాపకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ , ఆర్డీవో, ఇంటర్మీడియట్ డి ఐ ఈ ఓ రమణి, ఎస్సీ అండ్ ఎస్ టి వెల్ఫేర్ అధికారులు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## దేశవ్యాప్త కుల గణనకు మద్దతు తెలిపిన సీఎంని కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన జాజుల లింగం గౌడ్..

**మిర్యాలగూడ, మే 1 (జనంసాక్షి)**
దేశవ్యాప్తంగా బీసీ సంఘాలు చేసే పోరాటంలో ప్రధాన ప్రతిపక్షమైనటువంటి కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ గారు ఈ దేశంలో మెజార్టీ ప్రజలకు సామాజిక న్యాయం దక్కాలని గత రెండు మూడు సంవత్సరాలుగా దేశంలో సామాజిక న్యాయమే లక్ష్యంగా మాట్లాడుతున్నటువంటి రాహుల్ గాంధీకి మరియు తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్లు విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో కల్పిస్తామని అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించిన తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు,ఇదే సందర్భంగా దేశంలో సామాజిక న్యాయం కావాలంటే బీసీ సంఘాలతో కలిసి ప్రధాన ప్రతిపక్ష మైనటువంటి కాంగ్రెస్ పార్టీ ప్రత్యక్షంగా పోరాటం వలన ఈరోజు కేంద్రంలో ఉన్నటువంటి ఎన్డీఏ ప్రభుత్వం కులగణనను చేస్తామని ప్రకటించడంపై బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ హర్షం వ్యక్తం చేస్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారినీ ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా మేడే వేడుకలు



**రామన్నపేట, మే 1 (జనంసాక్షి):**
మేడే వేడుకలను మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో తెలంగాణ విద్యుత్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జెండాను సబ్ డివిజన్ లీడర్ నల్ల రాములు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కార్మికులను ఉద్దేశించి చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షులు అల్లే రమేష్, సెక్రటరీ గంగుల సోమేశ్వర్ రెడ్డిలు మాట్లాడుతూ 1104 యూనిట్ ఎల్లవేళలా కార్మికుల సమస్యలపై పోరాడుతూ సమస్యల పరిష్కారం దిశగా అడుగులు వేస్తూ ఉంటుందని అన్నారు, ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ మేకల సురేష్, డివిజన్ జాయింట్ సెక్రటరీ నోముల యాదయ్య, రామన్నపేట సెక్షన్ లీడర్ ఎస్కే. చాంద్. సిబ్బంది పగడాల వేణు, సత్తి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శ్రీను, వెంకటేశం, యం.యాదగిరి, యాదగిరి, నవీన్,సంతిష్, బాల నర్సయ్య, గోపాల్, జహంగీర్, విజయ, సాయి, చిన్నారావు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విలేజ్ హెల్త్ శానిటేషన్,న్యూట్రిషన్ డే

**చిలుకూరు,మే01(జనంసాక్షి):**
జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం చిలుకూరు మండల కేంద్రంలో అంగన్వాడి కేంద్రం-4 నందు న్యూట్రిషన్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి గిరిబాబు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యశాఖ అంగన్వాడి కేంద్రాలు సంయుక్తంగా 0 నుండి 5 సంవత్సరముల పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు వ్యాక్సినేషన్ అందించాలని, వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అధికారి డాక్టర్ నిమ్మల సుభాష్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు మరియు బాలింతల ఆరోగ్య స్థితి గురించి అవగాహన కల్పించారు. అనంతరం అంగన్వాడి కేంద్ర ఉపాధ్యాయురాలు సిరికొండ కవిత పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి షరీఫుద్దీన్, అంగన్వాడి సూపర్వైజర్ సునీత, ఆశా కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు, ఐదు సంవత్సంముల లోపు చిన్నారులు, పాల్గొన్నారు.

